# నేటి నిజం

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 11-1-2023 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 116 పేజీలు:6 వెల: రూ.1/-

## బోరుబావిలో పడిన బాలుడిని కాపాడిన సహాయ సిబ్బంది

లక్నో , జనవరి 10:యూపీలోని హపూర్‌లో ఆడుకుంటూ 60 అడుగుల లోతైన బోరుబావిలో పడిపోయిన ఆరేండ్ల బాలుడిని క్షేమంగా బయటకు తీసుకువచ్చిన ఘటన వెలుగుచూసింది. బావి నుంచి సాయం కోరుతూ బాలుడి అరుపులు విన్న గ్రామస్తులు అధికారులకు సమాచారం అందించారు. బాలుడు బోరుబావిలో పడిపోవడంతో ఆ ప్రాంతంలో భయాందోళన నెలకొంది.

హపూర్ మున్సిపాలిటీకి చెందిన బోరుబావిలో బాలుడు పడిపోవడంతో మున్సిపల్ సిబ్బంది ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ఎన్‌డీఆర్ఎఫ్ బృందం కూడా రంగంలోకి దిగి చిన్నారిని కాపాడేందుకు శ్రమించింది. బోరుబావి నుంచి బాలుడిని సహాయ సిబ్బంది క్షేమంగా బయటకుతీసుకువచ్చారు. బాలుడు స్వల్పగాయాలతో తల్లితండ్రుల చెంతకు చేరడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## సెస్ ఎన్నికలలో గెలువలేని వాళ్లు అసెంబ్లీకి గెలుస్తారా - బిజెపికి కెటిఆర్ చురకలు



రాజన్న సిరిసిల్ల, జనవరి 10:(నేటినిజం ప్రతినిధి): సిరిసిల్లా ? సెస్ ఎన్నికలలోనే గెలువలేని బిజెపి త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో గెలుస్తారా అంటూ ప్రశ్నించారు మంత్రి కెటిఆర్? రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన సెస్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా వినియోగదారులు, రైతులతో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడుతూ, బిజెపి రాష్ట్ర నేతలపై నిప్పులు చెరిగారు.. తెలంగాణలో బీజేపీని నడిపేవాళ్లు మూర్ఖులని అంటూ మెదడు ఎక్కడుంది? మోకాళ్లలో ఉందా? అంటూ ప్రశ్నించారు. దమ్ముంటే తమకంటే ఎక్కువగా మంచి పనులు చేసి ప్రజల మనసులను గెలవాలని హితవు పలికారు. సెస్ ఎన్నికలలో ట్రైలర్ మాత్రమే చూశారని, 2023లో అసలు సినిమా చూపిస్తామని అన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీని దేవుడంటూ బండి సంజయ్ కీర్తించడం పట్ల కెటిఆర్ తప్పు పట్టారు.. ఎవరికి దేవుడు..? నీకా? గుజరాత్ కా? అంటూ బండి ని నిలదీశారు. పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచినోడని, నల్లచట్టాలు తెచ్చి రైతులను చంపినోడు దేవుడట.. చేనేత మీద పన్నువేసినోడు దేవుడా? అంటూ ప్రశ్నించారు. డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతూ ఆర్టీసీ ధరలు పెంచొద్దంటారని,మరి బస్సులు ఎలా నడుపమంటారని ధ్వజమెత్తారు. కేంద్ర ధరలు పెంచడంలో ఆర్టీసీ చార్జీలు పెరిగాయని స్పష్టం చేశారు. కర్ణాటక, మహారాష్ట్ర మధ్య సరిహద్దు గొడవ నడుస్తుందన్న ఆ రెండు రాష్ట్రాల్లో ఉన్నది బీజేపీ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రాల గొడవ పరిష్కరించని మోడీ రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆపారా? అని ప్రశ్నించారు. 14 మంది ప్రధానులు చేసిన అప్పు మోడీ ఒక్కరే చేశారని విమర్శించారు. కిషన్‌రెడ్డి కరోనా సమయంలో కుర్‌కురే ప్యాకెట్లు పంచారని విమర్శించిన కేటీఆర్.. తెలంగాణకు కేంద్ర నిధుల విషయంలో సవాల్ విసిరారు.రాష్ట్రం నుంచి కేంద్రానికి రూ.1.68లక్షల కోట్లు వెళ్లాయని, కేంద్రం తెలంగాణకు రూ.2లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. నేను చెప్పింది తప్పని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానన్నారు. గుజరాత్ వాళ్లు వస్తే చెప్పులు మోయడానికి పని చేస్తారని, నాలుగేళ్లలో కరీంనగర్‌కు ఎంపీగా ఉండి బండి సంజయ్ ఏం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. ట్రిపుల్ ఐటీ, నవోదయ పాఠశాలలు తీసుకువచ్చావా? అంటూ నిలదీశారు. రాజరాజేశ్వరస్వామికి రూ.10 చందా అయినా రాయించావా? అంటూ ధ్వజమెత్తారు. రాజన్న సిరిసిల్ల జిల్ల అభివృద్ధిలో దేశం మొత్తంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యుత్‌ను సరఫరా చేయాలని, సిరిసిల్ల జిల్లా సెస్ పరిధిలో ప్రత్యేక విద్యుత్ ప్రణాళిక రూపొందించాలని కొత్తగా ఎన్నికైన సభ్యులను కోరారు..

## అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా కంటి వెలుగు: మంత్రి తలసాని




హైదరాబాద్, జనవరి 10:అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా కంటి వెలుగు రెండవ దశ కార్యక్ర కార్యక్రమం ఈనెల 18 నుంచి ప్రారంభం కానుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో కంటి వెలుగు 2 కార్యక్రమం నిర్వహణ, ఏర్పాట్లపై హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి హైదరాబాద్ జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ కార్యక్రమం తలపెట్టినా ప్రజల పక్షాన ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. రెండవ విడత కంటి వెలుగు కోసం ప్రభుత్వం 250 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 91 వార్డులలో 115 శిబిరాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. శిబిరాల ఏర్పాటుకు కమిటీ హాల్స్, మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్స్, ఇతర ప్రభుత్వ భవనాలు, మున్సిపల్ గ్రౌండ్ లను గుర్తించాలని అధికారులను ఆదేశించారు.

55 లక్షల మందికి కంటి అద్దాలు

శిబిరాల వద్ద సరైన పర్నిచర్, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి టీం లో ఒక డాక్టర్, ఒక కంటి వైద్యుడు, ఒక పార్మసిస్ట్, ఆశా వర్కర్ లతో కలిపి 10 మంది వరకు ఉంటారని మంత్రి తెలిపారు. కంటి వెలుగు గిన్నిస్ బుక్ లో నమోదయ్యే విధంగా రాజకీయాలకు అతీతంగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కోటిన్నర మందికి పరీక్షలు చేసి 55 లక్షల మందికి అద్దాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. కంటి ఆపరేషన్ లు అవసరమైన వారికి సరోజినీ దేవి, ఒ.ఎ ప్రసాద్ హాస్పిటల్స్ మాత్రమే కాకుండా లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్ ఇతర స్వచ్ఛంద సంస్థల కు చెందిన హాస్పిటల్స్ సేవలను కూడా వినియోగించుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొనే విధంగా విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, ఎమ్మెల్సీలు ప్రభాకర్ రావు, సురభి వాణిదేవి, స్టీఫెన్ సన్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, సాయన్న, రాజాసింగ్, కౌసర్ మొహినోద్దిన్, కార్పొరేషన్ చైర్మన్ లు రావుల శ్రీధర్ రెడ్డి, ఎర్రోళ్ళ శ్రీనివాస్, గజ్జెల నగేష్, నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రసన్న, కలెక్టర్ అమయ్ కుమార్, జీహెచ్ఎంసి కమిషనర్ లోకేష్ కుమార్, అధికారులు పాల్గొన్నారు

## బెంగళూరులో విషాదం.. మెట్రో పిల్లర్ కూలి ఇద్దరు మృతి



బెంగళూరు జనవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్): కర్ణాటక రాజధాని నగరం బెంగళూరులో విషాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న మెట్రో పిల్లర్ అకస్మాత్తుగా కూలి రోడ్డు మీద స్కూటీపై వెళుతున్న ఒక ఫ్యామిలీపై పడింది. ఈ ఘటనలో ఒక మహిళకు, వారి ఇద్దరి పిల్లలకు గాయాలయ్యాయి. స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మహిళ, ఆమె రెండేళ్ల పసి పిల్లాడు చనిపోయారు. మరో చిన్నారి గాయాలతో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. చనిపోయిన ఆ వివాహిత పేరు తేజస్విని (28), బాబు పేరు విహాన్‌గా (2) తెలిసింది. బెంగళూరులోని నగవర ప్రాంతంలో మంగళవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది.కల్యాణ్ నగర్ నుంచి హెచ్ఆర్‌బీఆర్ లే-అవుట్ వెళ్లే రోడ్డులో నిర్మాణంలో ఉన్న మెట్రో రైల్వే పిల్లర్ మంగళవారం ఉదయం 10.30 సమయంలో కుప్పకూలింది. అయితే.. అదే సమయంలో తేజస్విని అనే వివాహిత తన ఇద్దరు పిల్లలను నర్సరీ స్కూల్‌లో దింపి రావడానికి స్కూటీపై వెళుతోంది. దురదృష్టవశాత్తూ ఆ పిల్లర్ వీరిపై పడింది. ఈ ఘటన బెంగళూరు నగరంలో విషాదం నింపింది. తేజస్విని భర్త లోహిత్ కుమార్ బెంగళూరులోని టెక్ పార్క్‌లో సివిల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. నగవర ప్రాంతంలో ఈ కుటుంబం నివాసం ఉండేది. ఇంత జరిగినా.. బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఒక ప్రకటన కూడా విడుదల చేయకపోవడం గమనార్హం.

## మొన్న చూసింది ట్రైలరే.. 2023లో అసలు సినిమా చూపిస్తాం : కేటీఆర్



రాజన్న సిరిసిల్ల, జనవరి 10:(నేటినిజం ప్రతినిధి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన సెస్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా వినియోగదారులు, రైతులతో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. సెస్ ఎన్నికల సమయంలో బండి సంజయ్ రూ. 5కోట్లు తీసుకువచ్చాడని.. అభ్యర్థులు ఆగమై తనకు ఫోన్లు చేశారని చెప్పారు. డబ్బులు పంచినోళ్లే మళ్లీ బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు.

గుజరాత్ పైసలు ఎన్ని వచ్చినా.. కేసీఆర్‌నే ముఖ్యమంత్రిని చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా దిశానిర్దేశం చేసిందన్నారు. సెస్‌లో గెలువలేనోడు రాష్ట్రంలో గెలుస్తారా?.. మొన్న చూసింది ట్రైలరే.. 2023లో అసలు సినిమా చూపిస్తాం అన్నారు. తెలంగాణలో బీజేపీని నడిపేవాళ్లు మూర్ఖులని.. మెదడు ఎక్కడుంది? మోకాళ్లలో ఉందా?.. దమ్ముంటే తమకంటే ఎక్కువగా మంచి పనులు చేసి ప్రజల మనసులను గెలవాలని హితవు పలికారు. రాజన్న సిరిసిల్ల జిల్ల అభివృద్ధిలో దేశం మొత్తంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యుత్‌ను సరఫరా చేయాలని, సిరిసిల్ల జిల్లా సెస్ పరిధిలో ప్రత్యేక విద్యుత్ ప్రణాళిక రూపొందించాలన్నారు. ఎన్ని నిధులైనా ఇప్పిస్తానన్నారు.

మోదీ ఎవరికి దేవుడు..?

ప్రధాని నరేంద్ర మోదీ ఎవరికి దేవుడు..? నీకా? గుజరాత్ కా? అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని నిలదీశారు. పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచినోడని, నల్లచట్టాలు తెచ్చి రైతులను చంపినోడు దేవుడట.. చేనేత మీద పన్నువేసినోడు దేవుడా? అంటూ నిలదీశారు. డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతూ.. ఆర్టీసీ ధరలు పెంచొద్దంటారని.. మరి బస్సులు ఎలా నడుపమంటారని ధ్వజమెత్తారు. కేంద్ర ధరలు పెంచడంలో ఆర్టీసీ చార్జీలు పెరిగాయని స్పష్టం చేశారు.

కర్ణాటక, మహారాష్ట్ర మధ్య సరిహద్దు గొడవ నడుస్తుందన్న కేటీఆర్.. ఆ రెండు రాష్ట్రాల్లో ఉన్నది బీజేపీ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రాల గొడవ పరిష్కరించని మోదీ రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆపారా? అని ప్రశ్నించారు. 14 మంది ప్రధానులు చేసిన అప్పు.. మోదీ ఒక్కరే చేశారని విమర్శించారు. కిషన్‌రెడ్డి కరోనా సమయంలో కుర్‌కురే ప్యాకెట్లు పంచారని విమర్శించిన కేటీఆర్.. తెలంగాణకు కేంద్ర నిధుల విషయం లో సవాల్ విసిరారు.రాష్ట్రం నుంచి కేంద్రానికి రూ.1.68లక్షల కోట్లు వెళ్లాయని, కేంద్రం తెలంగాణకు రూ.2లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. నేను చెప్పింది తప్పని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానన్నారు. గుజరాత్ వాళ్లు వస్తే చెప్పులు మోయడానికి పని చేస్తారని, నాలుగేళ్లలో కరీంనగర్‌కు ఎంపీగా ఉండి బండి సంజయ్ ఏం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. ట్రిపుల్ ఐటీ, నవోదయ పాఠశాలలు తీసుకువచ్చావా? అంటూ నిలదీశారు. రాజరాజేశ్వరస్వామికి రూ.10 చందా అయినా రాయించావా? అంటూ ధ్వజమెత్తారు. ఈ సారి కరీంనగర్ పార్లమెంట్‌పై గులాబీ జెండాను ఎగురవేద్దామని, సిరిసిల్ల నుంచి విజయయాత్ర ప్రారంభించి.. ఇక్కడి నుంచే కరీంనగర్ గులాబీ జెండా ఎగురవేద్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## తెలంగాణలో చీఫ్ సెక్రటరీగా సోమేశ్ కుమార్ కొనసాగింపును రద్దు

హైదరాబాద్ జనవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : తెలంగాణకు సీఎస్ సోమేశ్ కుమార్ కేటాయింపును రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. చీఫ్ సెక్రటరీగా తెలంగాణలో సోమేశ్ కుమార్ కొనసాగింపును రద్దు చేస్తూ హైకోర్టు సీజే జస్టిస్ ఉజ్జల్ భూయాన్ బెంచ్ తీర్పు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాలని సోమేశ్ కుమార్‌ను కోర్టు ఆదేశించింది.అయితే రాష్ట్ర విభజన సమయంలో సోమేశ్ కుమార్‌ను కేంద్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేటాయించింది. దీంతో సోమేశ్ కుమార్ క్యాట్(కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్)ను ఆశ్రయించారు. ఈ క్రమంలో కేంద్రం ఉత్తర్వులు నిలిపివేసి తెలంగాణలో కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక క్యాట్ మధ్యంతర ఉత్వర్వులతో సోమేశ్ కుమార్ తెలంగాణలో కొనసాగుతున్నారు. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులు కొట్టేయాలని 2017లో కేంద్రం హైకోర్టును ఆశ్రయించింది. క్యాట్ మధ్యంతర ఉత్తర్వులను కొట్టివేస్తూ హైకోర్టు సీజే ధర్మాసనం మంగళవారం తీర్పు వెల్లడించింది. సోమేష్ కుమార్ న్యాయవాది అభ్యర్థన మేరకు తీర్పు అమలు 3 వారాలు నిలిపివేసింది కోర్టు. 2019, డిసెంబర్ నుంచి తెలంగాణ సీఎస్‌గా సోమేశ్ కుమార్ కొనసాగుతున్నారు.

## టీఎస్ఎస్‌పీ బెటాలియన్స్ అదనపు డీజీగా స్వాతి లక్రా బాధ్యతలు



హైదరాబాద్ జనవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: సీనియర్ ఐపీఎస్ అధికారి స్వాతి లక్రా టీఎస్ఎస్‌పీ బెటాలియన్స్ అదనపు డీజీగా బాధ్యతలు స్వీకరించారు. గత నాలుగు సంవత్సరాల నుంచి స్వాతి లక్రా తెలంగాణ మహిళా భద్రతా విభాగం అదనపు డీజీగా సేవలందించారు. టీఎస్ఎస్‌పీ అదనపు డీజీగా స్వాతి లక్రా బదిలీ కావడంతో.. ఆమెకు నిన్న మహిళా భద్రతా విభాగం అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. స్వాతి లక్రాపై పూలవర్షం కురిపించి, ఆమెపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. పోలీస్ మహిళా భద్రతా విభాగం చీఫ్‌గా ఏడీజీ శిఖా గోయెల్ సోమవారం బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే.

## కాళేశ్వరం మూడో టీఎంసీ నిర్మాణంపై తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

హైదరాబాద్ జనవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కాళేశ్వరం ప్రాజెక్టు మూడో టీఎంసీ నిర్మాణంపై తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. గతంలో ఇచ్చిన స్టేటస్ కో ఉత్తర్వులను సవరించాలని జస్టిస్ కేఎం జోసెఫ్ జస్టిస్ బివి నాగరత్న నేతృత్వంలో సవరించాలని తెలిపింది. మూడో టీఎంసీ కోసం అనుమతుల కోసం తెలంగాణ ప్రభుత్వం చేసిన వినతులను పరిశీలించాలని తెలిపింది.అయితే భూసేకరణ విషయంలో రైతులకు సరైన పరిహారం అందించాలని పేర్కొంది.

పరిహారం తీసుకొని భూములు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.కాళేశ్వరం మూడో టీఎంసీ ప్రాజెక్టు ద్వారా తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని గతంలో చెరుకు శ్రీనివాసరెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. అయితే రాజకీయ పరమైన కారణాలతోనే కాళేశ్వరం పనులు అడ్డుకుంటు న్నారని ప్రభుత్వం తరుపున న్యాయవాది వైద్యనాదన్ వాదనలు వినిపించారు. తుది తీర్పు వచ్చే లోగా అనుమతులపై గోదావరి బోర్డు సీడబ్ల్యూసీ నిర్ణయం తీసుకునేలా స్టేటస్ కో ఉత్తర్వులను సవరణ చేయాలని కోరారు. తుది తీర్పునకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.దీంతో వాదనలు విన్న సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన వినతులను పరిశీలించాలని పేర్కొంది.

అయితే భూసేకరణ విషయంలో రైతులు వ్యతిరేకత ఉండడంతో వారి తరుపున చెరుకు శ్రీనివాసరెడ్డి గతంలో పిటిషన్ దాఖలు చేశారు. పరిహారం తీసుకొని భూములు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.కానీ రైతులకు పరిహారం విషయంలో ఎలాటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే తమకు పరిహారం అందడం లేదని రైతులు కోర్టును ఆశ్రయించారు. మరోసారి రైతులను పట్టించుకోకపోతే కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది. అందువల్ల రైతుల ఆందోళన ఉధృతం కాకముందే కేసీఆర్ నిర్ణయం తీసుకోవాలని అంటున్నారు.వచ్చే ఎన్నికల్లోగా మూడో టీఎంసీపై తుది తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తే ఒకే.. గానీ కాస్త అటూ ఇటూ అయితే దెబ్బ పడే అవకాశం ఉంది. అందువల్ల ముందుగా రైతులకు అవసరమైన పరిహారం అందించి వారిని అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్నారు. కాళేశ్వర ప్రాజెక్టు మూడో టీఎంసీ పై ఎన్నో వివాదాలు నెలకొన్నాయి. మరోవైపు పర్యావరణ అనుమతులు రావాల్సి ఉంది. ఈ తరుణంలో ప్రభుత్వానికి మరెన్ని చిక్కులు ఎదురవుతాయో చూడాలి.

## అజ్మీర్ దర్గాను సందర్శించిన స్పీకర్ పోచారం

నిజామాబాద్, జనవరి 10: : తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం రాజస్థాన్‌లోని అజ్మీర్ షరీఫ్ దర్గాను దర్శించుకున్నారు. దర్గాపై చాదర్, పుష్పలను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆయనకు దర్గా పెద్దలు స్వాగతం పలికారు. ఆయన వెంట శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్‌రెడ్డి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి రాజస్థాన్‌లో ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ (ఎఖూఅ)లో పాల్గొనేందుకు వెళ్లిన సందర్భంగా ఆయన దర్గాను సందర్శించారు.

## కట్టుకున్న భర్తనే కడతేర్చిన భార్య

వరంగల్, జనవరి 9: రోజురోజుకు మానవత్వం మంట కలిసిపోతుంది. కలిసి బతుకుతానని భర్త వేలు పట్టుకొని ఏడడుగులు వేసిన భార్య మానవత్వం మరిచి ప్రియుడి మోజులో పడి కట్టుకున్న వాడిని కడతేర్చిన సంఘటన వాజేడు మండలం పేరూరు గ్రామంలో చోటుచేసుకుంది. పేరూరు ఎస్సై హరీష్ తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు గ్రామానికి చెందిన గుడ్డే బసవయ్య ఏ బాబు (47 సం.) కోయ అనే అతడి భార్య అయిన గొడ్డే సుజాత అదే గ్రామానికి చెందిన పెండకట్ల దర్శన్ బాబుతో గత కొంత కాలంగా అక్రమ సంబంధం పెట్టుకుంది.

## జనవరి 18 నుంచి రెండవ దశ కంటి వెలుగు ప్రారంభం

### హాజరుకానున్న ఇతర రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు

సిద్దిపేట జనవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దశ కంటి వెలుగు ప్రారంభం ఖమ్మం జిల్లా నుంచి మొదలవుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సీఎం కేసీఆర్‌తో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు సైతం హాజరుకానున్నారని ఆయన తెలిపారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కంటి వెలుగు అవగాహన సదస్సు లో మంత్రి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో కంటి సమస్యతో ఎవరు బాధపడవద్దని రెండవ దశ కార్యక్రమం ప్రారంభిస్తున్నామని తెలిపారు.జనవరి 18 నుంచి జూన్ 30వరకు జరిగే రెండవ దశ కంటి వెలుగు లాంఛనంగా ప్రారంభిస్తామన్నారు. తొమ్మిది నుంచి సాయంత్రం 4గంటల వరకు సోమవారం నుంచి శుక్రవారం కంటి పరీక్ష చేస్తారని మంత్రి చెప్పారు.

జిల్లాకు అదనంగా 35మంది వైద్యులను రిక్రూట్ చేశామని పేర్కొన్నారు.ఉదయం ఇప్పటికే 10లక్షల కళ్ల అద్దాలు ప్రతి జిల్లాకు చేరుకున్నాయని వివరించారు.రెండో దశ కంటి వెలుగుకు రూ. 250కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. జిల్లాలో 45 వైద్య బృందాలు, మరో మూడు అదనపు బృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

ప్రపంచం లోనే సామూహిక కంటి వెలుగు కార్యక్రమం తెలంగాణలో తప్పా దేశంలో ఎక్కడా లేదన్నారు.ఈ సమావేశంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఫారుఖ్‌హుస్సేన్, యాదవ రెడ్డి, జడ్పీ చైర్మన్ రోజా శర్మ, ఎమ్మెల్యే లు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ఒడితెల సతీశ్, ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, డీఎంహెచ్‌వో కాశీనాథ్ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



చరిత్రలో నేటినిజం



కం॥ జోతలుగాను క్రికెటుపై
ప్రతిని గనబరచి - తనదు విభవము మీరన్
జాతికి హితుడై - అంత
ర్జాతీయ స్థాయి నిలచె రాహుల్ ద్రావిడ్ !!

( జనవరి 11 రాహుల్ ద్రావిడ్ జననం....)

-రాధశ్రీ
సెల్:9494481210



నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

అలిశెట్టి ప్రభాకర్ యాదిలో
ఓ సాయంకాలం
12, January
2023,6.00pm



వేదిక::టెండర్ రూట్స్ స్కూల్
గట్టయ్య సెంటర్, ఖమ్మం

సభాధ్యక్షులు : శ్రీ మువ్వా శ్రీనివాసరావు
ప్రధాన వక్త : శ్రీ అన్వర్ (వరంగల్)
గౌరవ అతిథులు
శ్రీ ప్రసేన్,శ్రీ రవి మారూత్
శ్రీ ఐ వి రమణ, శ్రీ పగిడిపల్లి వెంకటేశ్వర్లు
శ్రీ కట్టా శ్రీనివాస్ శ్రీ అట్లూరి వెంకట రమణ

ఆహ్వానం : శ్రీ కంచెర్ల శ్రీనివాస్
వందన సమర్పణ: శ్రీ ఇబ్రహీం నిర్గున్

జాషువా సాహిత్య వేదిక,ఖమ్మం

# శ్రమలోనే దైవం ఉందన్న లాల్ బహదూర్ శాస్త్రి

## (11 జనవరి 'లాల్ బహుజూర్ శాస్త్రి వర్ధంతి' సందర్భంగా)

భారత దేశ 2వ ప్రధాని, నిష్కళంక రాజనీతిజ్ఞుడు, శ్వేత విప్లవ (పాల ఉత్పత్తుల పెరుగుదల) ఆద్యుడు, తొలి రైల్వే శాఖ మంత్రి, హరిత విప్లవానికి ఊతం ఇచ్చిన మహానేత '5-అడుగుల బుల్లెట్' లాల్ బహదూర్ శాస్త్రి 02 అక్టోబర్ 1904న వారణాసి సమీపాన మొఘల్ సరాయ్‌లో రాందులారీ దేవి- శారద ప్రసాద్ శ్రీవాస్తవ దంపతులకు జన్మించారు. హరీష్ చంద్ర పాఠశాల, సెంట్రల్ రైల్వే కళాశాలలో విద్యనభ్యసించిన తరువాత సహాయ నిరాకరణ ఉద్యమంలో చేరి 1921లో జైలు పాలైయ్యారు. కాశీ విద్యాపీఠ్‌లో డిగ్రీ పూర్తి చేసి 'శాస్త్రి' బిరుదు పొందారు. తన ఆరు నెలల వయస్సులోనే ఏప్రిల్ 1906లో తండ్రి శ్రీవాస్తవ మరణించడంతో రాంనగర్ నుంచి తాత హజారీ లాల్‌జీ వద్దకు మొఘల్ సరాయ్‌కి మకాం మార్చి పేదరికాన్ని జయిస్తూ ఎదిగారు. స్వామి వివేకానంద, గాంధీ, అన్నీ బిసెంట్ జీవితాలతో ప్రేరణను పొంది జాతీయ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. లాలా లజపతిరాయ్ స్థాపించిన 'లోక్ సేవా మండల్'కు అధ్యక్షుడిగా, భారత జాతీయ కాంగ్రెస్‌లో పలు పదవులు చేపట్టారు. 1928లో లలిత శాస్త్రిని వివాహమాడి 6 పిల్లల్ని కన్నారు.

స్వాతంత్ర్య పోరాట వీరుడు?:

1930లో దండి మార్చ్, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా లాంటి పలు పరాయి పాలన వ్యతిరేక ఉద్యమాల్లో పాల్గొని ప్రముఖుల దృష్టిని ఆకర్షించారు. దేశ స్వాతంత్ర్యానంతరం పార్లమెంటరీ సెక్రటరీగా యూపీలో సేవలందించడంతో యూపీలో గోవింద్ వల్లభ్ పంత్ మంత్రివర్గంలో రవాణ/హోం మంత్రిగా పదవులు దక్కించుకున్నారు. కఠోర శ్రమ, అకుంఠిత దీక్ష, పాలనాదక్షతలను ప్రదర్శించి 1951లో ఢిల్లీకి మకాం మార్చారు. 1952-56 మధ్య కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా, 1961-63 మధ్య హోంశాఖ మంత్రిగా, 1964లో విదేశాంగ శాఖ మంత్రిగా అమూల్య సేవలందించారు. రైల్వే మంత్రిగా రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేసిన మహోఘనుడు మన 5-అడుగు బుల్లెట్ లాల్ బహదూర్ శాస్త్రి.

ప్రధాన మంత్రిగా?.:

జవహర్ లాల్ నెహ్రూ మరణం (27 మే 1964) తరువాత 09 జూన్ 1964 నుంచి 11 జనవరి 66 వరకు దేశ 2వ ప్రధాన మంత్రిగా అత్యున్నత సేవలను అందించారు. తన మంత్రివర్గంలో ఇందిరాగాంధీ, కృష్ణమాచారి, యశ్వంత్‌రావ్ చౌహాన్, స్వరన్ సింగ్, గిల్జారీ లాల్ నంద లాంటి మహామహులు మంత్రులుగా పని చేశారు. జాతీయ భాషగా హిందీని గుర్తించడంతో దక్షిణ భారతంలో పెద్ద ఎత్తున నిరసన జ్వాలలు ఎదుర్కొన్నారు. నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డును 1965లో స్థాపించడంతో శ్వేత విప్లవం ఊపందుకోవడం జరిగింది. హరిత విప్లవంలో భాగంగా 'ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, యఫ్‌సిఐ'ని 1964లో స్థాపించారు. నెహ్రూ నమ్మిన సిద్ధాంతాలను పాటిస్తూ అలీన విదేశాంగ విధానం, శ్రీలంక తమిళుల సిరిమా-శాస్త్రి ఒప్పందం లాంటి పలు పాలసీలను సమర్థవంతంగా నిర్వహించారు. 'జై జవాన్ జై కిసాన్' నినాదంతో 1965 ఇండో-పాక్ యుద్ధానికి నాయకత్వం వహించారు.

అనుమానాస్పద మృతి?:

యుద్ధానంతరం 10 జనవరి 1966న తాష్కంట్ ఒప్పందం అనంతరం 11 జనవరి 1966న అక్కడే అనుమానాస్పద స్థితిలో మరణించి న్యూఢిల్లీ 'విజయ ఘాట్'లో శాశ్వత నిద్రలోకి ఒరిగి పోయారు. 1966లో కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం 'భారత రత్న'ను మరణానంతరం ప్రకటించారు. లౌకికవాద భావనలను ఒంటపట్టించుకున్న లాల్ బహదూర్ శాస్త్రి విలువలు కలిగిన రాజకీయాలకు పట్టం కడుతూనే మత విశ్వాసాలకు, రాజకీయాలకు స్పష్టమైన గీతలు గీచే వారు. నిరాడంబరుడు, సహనశీలి, నిస్వార్థ సేవాతత్పరుడు, వినయశీలి, దేశ దశ దిశలను మార్చడానికి అవిరళ కృషి చేసిన లాల్ బహదూర్ శాస్త్రి 'పొట్టి వాడైనప్పటికీ గట్టి వాడు'గా భారత చరిత్రలో, భారతీయుల మదిలో సుస్థిర స్థానం దక్కించుకున్నారు. 'కఠోర శ్రమ దైవ ప్రార్థనతో సమానం' అని నమ్మిన లాల్ బహదూర్ శాస్త్రి మూడు దశాబ్దాల దేశ సేవ ప్రతి భారతీయుడి గుండెల నిండా దేశ భక్తిని నింపావని కోరుకుందాం. 'జై జవాన్ - జై కిసాన్ - జై విజ్ఞాన్' అంటూ నినదిద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## పదిహేడో ప్రవాసి భారతీయ దివస్ సందర్భంలో సురినామ్ అధ్యక్షు తో సమావేశమైన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 10:ఇందౌర్ లో పదిహేడో ప్రవాసి భారతీయ దివస్ (పిబిడి) సందర్భం లో సురినామ్ అధ్యక్షుడు శ్రీ చంద్రికా ప్రసాద్ సంతోఖీ తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న సమావేశమయ్యారు. అధ్యక్షుడు శ్రీ సంతోఖీ 2023 జనవరి 7 తేదీ మొదలుకొని 14వ తేదీ వరకు భారతదేశం లో ఆధికారికం గా పర్యటిస్తున్నారు. అంతేకాకుండా, పదిహేడో ప్రవాసీ భారతీయ దివస్ కార్యక్రమాని కి ఆయన ఒక విశిష్ట గౌరవ అతిథి గా కూడా ఉన్నారు.

ఉభయ నేత లు వారి యొక్క సమావేశం లో హైడ్రోకార్బన్స్, రక్షణ, సముద్ర సంబంధి సురక్ష, డిజిటల్ ఇనిశియేటివ్స్ ఎండ్ ఐసిటి మరియు సామర్థ్య నిర్మాణం సహా పరస్పరం ప్రయోజనకారి రంగాల లో సహకారం అనే అంశం పై చర్చలు జరిపారు.

సురినామ్ లైన్స్ ఆఫ్ క్రెడిట్ ను అందుకొన్న నేపథ్యం లో సురినామ్ తాలూకు రుణాల ను భారతదేశం పున: వ్యవస్థీకరించడాన్ని సురినామ్ ప్రశంసించింది.

రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము తో అధ్యక్షుడు శ్రీ సంతోఖీ చర్చల ను జరపడం తో పాటు గా 2023 జనవరి 10వ తేదీ నాడు పిబిడి సమాపక సమావేశాని కి మరియు ప్రవాసి భారతీయ సమ్మాన్ పురస్కార ప్రదాన కార్యక్రమాని కి కూడా ఆయన హాజరు కానున్నారు. ఇందౌర్ లో గ్లోబల్ ఇన్ వెస్టర్స్ సమిట్ ప్రారంభిక కార్యక్రమం లో కూడా ఆయన పాలుపంచుకొంటారు. ఆ తరువాత ఆయన అహమదాబాద్ ను మరియు న్యూ ఢిల్లీ ని సందర్శించనున్నారు.

## కేసీఆర్‌లో కలకలం!

హైదరాబాద్ జనవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఖమ్మం రాజకీయాల్లో ఇప్పుడు ఇవే ప్రశ్నలు చర్చకు దారితీస్తున్నాయి. కేసీఆర్ మామూలుగా అయితే అడుగు బయట పెట్టరు. ఒకవేళ వచ్చినా అన్ని కార్యక్రమాలు చూసుకొని వెళ్లిపోతారు. కానీ, ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో కొన్ని రోజులుగా మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో కేసీఆర్ వరుస టూర్లు ఏర్పాటు చేసుకున్నారు. ఈనెల 12న భద్రాద్రి టూర్ చేయనుండగా, 18న ఖమ్మంలో భారీ సభకు ప్లాన్ చేశారు.

ఇటీవలే టీడీపీ అధినేత చంద్రబాబు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయగా విశేష స్పందన వచ్చింది. ఇటు కాంగ్రెస్ కూడా కొంతకాలంగా యాక్టివ్ గా మారుతోంది. పైగా బీజేపీ బీఆర్ఎస్ అసంతృప్త నేతలపై ఫోకస్ చేయటంతో కేసీఆర్ రెండు రోజుల టూర్ ఏర్పాటు చేసుకున్నారు. కానీ, గులాబీ దండు నుండి మాజీ ఎంపీ పొంగులేటి పార్టీ మారటం ఖాయం అయిపోయింది. కేసీఆర్ ఖమ్మంలో సభ పెట్టిన రోజే పొంగులేటి బీజేపీ తీర్థం పుచ్చుకోనుండగా, మరో సీనియర్ నేత తుమ్మల కూడా అంటీముట్టనట్లుగా ఉండటం బీఆర్ఎస్ నేతలకు ఇబ్బందిగా మారింది. తన వర్గం అంతా వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుందని పొంగులేటి ప్రకటించటం, ఇప్పుడు బీజేపీ గూటికి చేరుతుండటంతో... కేసీఆర్ అలర్ట్ అయ్యారు. నేతలు చేజారకుండా ప్రయత్నాలు స్టార్ట్ చేశారు.పొంగులేటి పార్టీ మారటం కన్ఫామ్ అయిన నేపథ్యంలో అందుబాటులో ఉన్న నేతలతో కేసీఆర్ భేటీ కావటం చూస్తుంటే కేసీఆర్ లో ఖమ్మం కలవరం ఎంతుందో అర్థం చేసుకోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. తుమ్మల వంటి సీనియర్ నేతను కేసీఆర్ దూరం పెట్టడం బీఆర్ఎస్ కు మంచిది కాదని, ఇప్పటికే జలగం ఫ్యామిలీ కూడా బీఆర్ఎస్‌కు దూరంగా ఉందని గుర్తు చేస్తున్నారు.

## భద్రాదికి రానున్న కేసీఆర్..ఏర్పాట్లని త్వరగా పూర్తి చేయండి.. రేగా కాంతారావు



ఖమ్మం, జనవరి 10: (నేటినిజం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రాల్లోని నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఒ పినపాక శాసనసభ్యులు ఒ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఃఖీూ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు . మంగళవారం నాడు జిల్లాలోని పలు శాఖల అధికారులతో కలిసి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ 12న భద్రాది జిల్లాకి రానున్నారని.. పర్యటన ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో సమీకృత కలెక్టరేట్లు ఉన్నట్లు దేశంలో.. ఏ రాష్ట్రంలో లేవన్నారు.. సుమారు 32 శాఖల అధికారులు ఒకే కార్యాలయంలో పరిపాలన ప్రారంభించడం వల్ల .. ప్రజలకు సేవలు సులభతరం కానున్నాయన్నారు.. అన్ని సమస్యల పరిష్కారాలకు కలెక్టర్ కార్యాలయం వేదికగా మారతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్లు , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ , జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ , జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ , జిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్ల , పలు శాఖల జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవం-2023 ఇతివృత్తం ఆవిష్కరణ




న్యూఢిల్లీ, జనవరి 10: "ప్రపంచ సంక్షేమం కోసం విశ్వవిజ్ఞాన శాస్త్రం" పేరిట రూపొందించిన ఈ సంవత్సరపు "జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం-నేషనల్ సైన్స్ డే" ఇతివృత్తాన్ని కేంద్ర సైన్స్-టెక్నాలజీ శాఖ సహాయ (స్వతంత్ర హోదా) మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ విడుదల చేసారు. ఈ రోజు ఇక్కడి నేషనల్ మీడియా సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో విజ్ఞాన శాస్త్ర దినోత్సవ ఇతివృత్తాన్ని ఆయన ఆవిష్కరించారు. స్వతంత్ర హోదా కలిగిన సహాయమంత్రిగా భూగోళ శాస్త్రాలు, ప్రధాని కార్యాలయ వ్యవహారాలు, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణు ఇంధనం, అంతరిక్ష శాఖలను కూడా డాక్టర్ జితేంద్ర సింగ్ పర్యవేక్షిస్తున్నారు.

ఈ నాటి కార్యక్రమంలో కేంద్రమంత్రి ప్రసంగిస్తూ, దేశం 2023లోకి ప్రవేశిస్తున్నందున ప్రస్తుత తరణంలో విజ్ఞాన శాస్త్ర రంగంలో పెరుగుతున్న భారతదేశం పాత్రను, అంతర్జాతీయ రంగంలో నిర్వహించవలసిన భూమికను సైన్స్ దినోత్సవ ఇతివృత్తం తెలియజేస్తున్నదని అన్నారు.

జాతీయ సైన్స్ దినోత్సవ ఇతివృత్తం, అధ్యయన అంశానికి, కార్యక్రమాలకు సంబంధించి గట్టి మార్గనిర్దేశం చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి డాక్టర్ జితేంద్ర సింగ్ తన కృతజ్ఞతలు తెలిపారు.

"ప్రపంచ సంక్షేమం కోసం విశ్వ విజ్ఞానశాస్త్రం" అనే ఇతివృత్తం, జి-20 దేశాల అధ్యక్ష పదవిని భారతదేశం చేపట్టడానికి అనుగుణంగా ఉండటం అభినందనీయమని, ఆసియా, ఆఫ్రికా, దక్షిణఅమెరికాతో పాటు, ప్రపంచంలోని దక్షిణాది వర్ధమాన దేశాల వాణికి ప్రతిరూపంగా భారతదేశం తయారవుతుందని డాక్టర్ జితేంద్ర సింగ్ అభిప్రాయపడ్డారు.

ప్రధాని మోదీ నరేంద్ర మోదీ సారథ్యంలో భారతదేశం ప్రపంచ దృష్టిని గణనీయంగా ఆకర్షించిందని ప్రపంచ స్థాయిలో ఎదురయ్యే సవాళ్ల పరిష్కారం లక్ష్యంగా ఫలితాల ప్రాతిపదికన ప్రపంచ స్థాయి సహకారానికి తాము సంసిద్ధంగా ఉన్నామని కేంద్రమంత్రి చెప్పారు. ఆందోళనలు, సవాళ్లు, ప్రమాణాలు ప్రపంచ స్థాయికి చేరినపుడు, పరిష్కారాలు కూడా ప్రపంచ స్థాయిలోనే అదే ప్రమాణాలతో దీటుగా ఉండాలని ఆయన అన్నారు.

రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరణ సంస్మరణార్థం ప్రతియేటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారు. ఫిబ్రవరి 28ని జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం 1986లో ప్రకటించింది. తాను రామన్ ఎఫెక్ట్ అన్న సిద్ధాంతాన్ని కనుగొన్నట్టు సర్ సి.వి. రామన్ అదే రోజున ప్రకటించారు. ఇందుకోసం ఆయనకు 1930లో ప్రతిష్ఠాత్మక భౌతిక శాస్త్ర నోబెల్ బహుమతిని ప్రదానం చేశారు. సైన్స్ డే సందర్భంగా దేశమంతటా ప్రత్యేక ఇతివృత్తం ప్రాతిపదికగా విజ్ఞాన శాస్త్ర కార్యక్రమాలను, ఇనేక ఇతర కార్యకలాపాలను నిర్వహిస్తారు.

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశంలోని శాస్త్రవేత్తలకు, విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తిని ప్రదర్శించే ఔత్సాహికులందరికీ ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలియజేసిన సంగతిని కేంద్రమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ సందర్భంగా గుర్తుజేశారు. ప్రపంచ శ్రేయస్సు కోసం కృషి చేయువలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. "విజ్ఞాన శాస్త్రపరంగా మన ఉమ్మడి బాధ్యతను నెరవేర్చడానికి, మానవాళికి శాస్త్రీయ విజ్ఞాన శక్తిని అందించడానికి, మానవ ప్రగతికి మన నిబద్ధతను పునరుద్ఘాటిద్దాం." అని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ శ్రేయస్సును ప్రభావితం చేస్తున్న విజ్ఞానశాస్త్రీయ అంశాలపై ప్రజల ప్రశంసలను పెంచే ధ్యేయంతోనే ప్రపంచ సంక్షేమం కోసం విశ్వవిజ్ఞాన శాస్త్రం అన్న ఇతివృత్తాన్ని ఎంపిక చేసినట్టు డాక్టర్ జితేంద్ర సింగ్ తెలియజేశారు.

భారతీయ వైజ్ఞానిక ప్రగతి ఈ నాడు ప్రయోగశాల నుంచి భూమికి చేరుకున్నదని, వాస్తవానికి సామాన్యులకు "జీవన సౌలభ్యం" అందించేందుకు ప్రతి కుటుంబంలోని వారూ విజ్ఞాన శాస్త్ర ప్రయోజనాలను అనుభవిస్తున్నారని, పరికరాలను ఉపయోగిస్తున్నారని ఆయన అన్నారు. మానవజాతి శ్రేయస్సు లక్ష్యంగా, దేశంతోపాటు, విదేశాల్లోని విజ్ఞానశాస్త్ర సమాజం సైన్స్ అధ్యయనంలో ఆనందాన్ని అనుభవించడానికి, కలిసికట్టుగా పనిచేయడానికి తగిన అవకాశాలను అందించడానికి సైన్స్ కొత్త శకానికి నాంది పలికిందని మంత్రి తెలిపారు.

దేశంలోని సైన్స్-టెక్నాలజీ సానుకూల వాతావరణం గత ఎనిమిదిన్నరేళ్లలో కొత్తగా అనేక ప్రధాన సంస్కరణలను ప్రారంభించడానికి దోహదపడిందని, దీనితో ఎన్నో దీర్ఘకాలిక ప్రభావాలతో దేశం వేగంగా పురోగతి సాధించే అవకాశం ఏర్పడిందని అన్నారు. సైన్స్‌పై ప్రభుత్వం మరింతగా దృష్టిని కేంద్రీకరిన్నుందన్నారు. పారిశ్రామికీకరణ, సాంకేతిక పరిజ్ఞాన రంగంలో భారతదేశం క్రమంగా ప్రపంచ దేశాల సారథిగా ముందుకు సాగుతుందని అన్నారు. 2020వ సంవత్సరపు సైన్స్, టెక్నాలజీ-ఆవిష్కరణ విధానంగా పిలుచుకునే భారతదేశం కొత్త ప్రణాళికతో విజ్ఞాన శాస్త్రానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని, నిపుణుల సారథ్యంలో మరింత ప్రతిభావంతంగా ముందుకు సాగుతుందని కేంద్రమంత్రి తెలిపారు.

భారత ప్రభుత్వ ప్రధాన వైజ్ఞానిక సలహాదారు డాక్టర్ అజయ్ కుమార్ సూద్ మాట్లాడుతూ, జాతీయ. సైన్స్ దినోత్సవ ఇతివృత్తం ఎంపికకు గల కారణాలను వివరించారు. కోవిడ్-19 వ్యాప్తి నేపథ్యంలో ఎదురైన సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో ప్రపంచ దేశాలన్నీ పరస్పరం మరింత చేరువయ్యాయని అన్నారు. ఇకపై ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో ప్రపంచ దేశాలన్నీ మరింత చేరువయ్యే అవకాశాలున్నాయని ఆయన అన్నారు. 1928 ఫిబ్రవరి 28న దిగ్గజ భారతీయ భౌతిక శాస్త్రవేత్త సి.వి. రామన్ ఒక ముఖ్యమైన వైజ్ఞానిక సిద్ధాంతాన్ని ఆవిష్కరించారని, దీన్నే రామన్ ఎఫెక్ట్‌గా వ్యవహరిస్తున్నారని డాక్టర్ సూద్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర సైన్స్-టెక్నాలజీ (డి.ఎస్.టి.) శాఖ కార్యదర్శి ఎన్. చంద్రశేఖర్ స్వాగతోపన్యాసం చేశారు. ముఖ్యమైన వైజ్ఞానిక దినోత్సవాలను అనుబంధ కార్యక్రమాలతో జరుపుకోవడంవల్ల సమాజంలో శాస్త్రీయపరమైన అవగాహన, చైతన్యం కలుగుతుందని ఆయన అన్నారు. అనేక సంస్థలు, తమ ప్రయోగశాలల కోసం ఓపెన్ హౌస్‌ల పేరిట కార్యక్రమాలను నిర్వహిస్తాయని, నిర్దిష్ట పరిశోధనా ప్రయోగశాలలో/ సంస్థల్లో అందుబాటులో ఉన్న అవకాశాల గురించి అవి విద్యార్థులకు తెలియజేస్తాయని ఆయన చెప్పారు.

కేంద్ర సైన్స్-టెక్నాలజీ శాఖతో అనుబంధం ఉన్న వైజ్ఞానిక సంస్థలు, పరిశోధనా శాలలు, స్వయంప్రతిపత్తి వైజ్ఞానిక సంస్థలు దేశవ్యాప్తంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు జరుపుకోవడానికి వీలుగా సైన్స్-టెక్నాలజీ శాఖ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుంది. రాష్ట్రాల సైన్స్-టెక్నాలజీ మండలలు, శాఖల ద్వారా దేశవ్యాప్తంగా నిర్వహించే ఉపన్యాసాలు, క్విజ్‌లు, ఓపెన్ హౌస్‌లు తదితర కార్యక్రమాలకు సైన్స్-టెక్నాలజీ శాఖ పరిధిలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్-టెక్నాలజీ కమ్యూనికేషన్ (ఎన్.సి.ఎస్.టి.సి.) మద్దతునిస్తోంది.

నేటి కార్యక్రమంలో కేంద్ర సైన్స్-టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఎన్.సి.ఎస్.టి.సి. అధిపతి డాక్టర్ మనోరంజన్ మొహంతి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## జల్లికట్టు, కోడి పందేలపై ప్రత్యేక నిఘా-అనంతపురం రేంజ్ డిఐజి

అమరావతి: జనవరి 10:అనంతపురం రేంజ్ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో ఎక్కడా కూడా జల్లికట్టు, కోడి పందేలు, జూద క్రీడలు జరుగకుండా చూసేందుకు ప్రత్యేకంగా నిఘా ఏర్పాట్లు చేసి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని రేంజి డి.ఐ.జి ఎం.రవిప్రకాష్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఆ నిషేధిత కార్యకలాపాలకు పాల్పడినా, ప్రోత్సహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. సాంప్రదాయ క్రీడలు నిర్వహించుకుని భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని రేంజ్ పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామ మహిళా పోలీసులను సమన్వయం చేసుకుని సి.ఐ లు, ఎస్సైలు గ్రామ పెద్దలతో సమావేశాలు నిర్వహించి నిషేధిత కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు.

సంబంధిత డీఎస్పీలు అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షణ పక్కాగా కొనసాగించాలన్నారు. కోడి పందేలు, జల్లికట్టు ఆటలు జరిగే వీలున్న ప్రాంతాల్లో పికెట్లు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో కోడి పందేలు, జల్లికట్టులపై కేసులున్న వారిని ముందస్తుగా బైండోవర్ చేయాలన్నారు. కోళ్లకు కత్తులు కట్టి పందేలు ఆడటం, జన సమూహాల మధ్యన ఎద్దులను రెచ్చగొట్టి కట్టడి చేయడంలో భాగంగా హింసించడం, తదితరాలన్నీ మూగ జీవాలను హింసించడమే అవుతుందన్నారు. జల్లికట్టు, కోడి పందేల నిర్వహణ వేదికలకు ఎవరైనా తోటలు, స్థలాలు ఇస్తే వారిపై కూడా

కేసులు నమోదు చేయాలన్నారు. రేంజ్ పరిధిలోని అన్ని సబ్ డివిజన్ల పరిధుల్లో 30 పోలీస్ యాక్టు అమలులో ఉంటుందన్నారు. ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. కోడి పందేలు, జల్లికట్టు ఆటలు నిర్వహిస్తే ప్రివెన్షన్‌ఆఫ్ క్రుయల్టీ టు అనిమల్ యాక్టు, ఎ.పి. గేమింగ్ యాక్టుల కింద కేసులు నమోదు చేయాలన్నారు.

## చంద్రబాబుతో రజనీకాంత్ భేటీ!



హైదరాబాద్ జనవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను సూపర్ స్టార్ రజనీకాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం హైదరాబాద్‌కి వచ్చిన రజనీకాంత్.. దాదాపు చంద్రబాబుతో 30 నిమిషాల పాటు భేటీ అయ్యారు. చంద్రబాబును కలిసేందుకు ముందుగానే రజనీకాంత్ అపాయింట్‌మెంట్ తీసుకున్నట్లుగా సమాచారం. ఆదివారం జనసేన అధ్యక్షుడు, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ చంద్రబాబుతో భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ భేటీ అనంతరం రకరకాలుగా ఊహాగానాలు మొదలయ్యాయి. ముఖ్యంగా టీడీపీ, జనసేన పొత్తు అంటూ వైసీపీ వర్గాలు చర్చలు జరుపుతుండటం విశేషం. పవన్ కల్యాణ్ కలిసి 24 గంటలు కూడా కాకముందే.. చంద్రబాబును సూపర్ స్టార్ రజనీకాంత్ కలవడం విశిష్టతను సంతరించుకుంది. చంద్రబాబు-రజనీకాంత్ భేటీలో.. కుశల ప్రశ్నలతో పాటు.. ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీలో వస్తున్న మార్పులు, అలాగే రజనీకాంత్ ఆరోగ్య పరిస్థితి వంటి అంశాలన్నీ చర్చకు వచ్చినట్లుగా తెలుస్తుంది. ఇది కేవలం మర్యాదపూర్వక భేటీనే అని తెలుగుదేశం వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబు కూడా తన ట్విట్టర్ వేదికగా తన ఫ్రెండ్ రజనీకాంత్‌ని ఇలా కలుసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ.. రజనీకాంత్‌ని శాలువాతో సత్కరిస్తున్న ఫొటోని షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## తెలంగాణలో అభ్యర్థుల కోసం బీజేపీ మరోసారి సర్వే..

హైదరాబాద్ జనవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలని బీజేపీ శత విధాలా ప్రయత్నిస్తోంది. పార్టీ రాష్ట్ర నాయకులతో పాటు జాతీయ నాయకత్వం సైతం తెలంగాణపై ప్రత్యేక దృష్టి పెట్టింది. అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌ను దెబ్బ కొట్టేందుకు నేరుగా ఢిల్లీ పెద్దలు వ్యూహం పన్నుతున్నారు. అయితే ఇప్పటికే ప్రజల నాడి తెలుసుకున్న బీజేపీ నాయకులు మరోసారి ప్రత్యేక సర్వే చేయించనున్నారట. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఎవరికి ఓటు వేస్తారు..? ఇప్పుడున్న పార్టీలపై వారి అభిప్రాయమేంటి..? అనే విషయాలు తెలుసుకోనున్నారు. మరోవైపు బీఆర్ఎస్ లో ఎంత మంది అసంతృప్తితో ఉన్నారు..? వారికి ఎలాంటి హామీలు ఇవ్వాలన్న విషయంపై సమావేశం నిర్వహించే అవకాశం ఉంది.రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు మరో 10 నెలల సమయం మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో అధికార పార్టీ ఎన్నికల సమరానికి సిద్ధమవుతోంది. ప్రభుత్వం సంక్షేమ పథకాల నిధులు విడుదల చేస్తూ.. అభివృద్ధి పనులపై ఫోకస్ పెడుతోంది. గ్రామాల నుంచి నగరాల వరకు అభివృద్ధి పనులు సీరియస్ గా జరగాలని కిందిస్థాయి నాయకులకు కేసీఆర్ నుంచి ఇప్పటికే ఆదేశాలు వెళ్లాయి. మరోవైపు పార్టీలోని కేడర్లో ఉన్న అసంతృప్తిని తగ్గించేందుకు వారికి వచ్చే ఎన్నికల్లో ఇచ్చే పదవులపై హామీ ఇస్తున్నారు. ఈనెల 18న ఖమ్మంలో నిర్వహించే సభలో కేసీఆర్ ప్రసంగం ఎన్నికలను తలపించే విధంగా ఉంటోందని అనుకుంటున్నారు.మరోవైపు బీజేపీ అంతేసాయిలో ఎన్నికలను సీరియస్ గా తీసుకోనుంది. బీఆర్ఎస్ తో పాటు ఇతర పార్టీల నుంచి ఇప్పటికే చాలా మంది బీజేపీలో చేరారు. తాజాగా సిట్టింగ్ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీజేపీ వైపు చూస్తున్నట్లు సమాచారం.ఓ వైపు ఖమ్మంలో 18న బీఆంఎస్ సభ జరుగుతుండగా.. మరోవైపు ఆయన ఇదే రోజు అమిత్ షా తో భేటీ అయ్యే అవకాశం ఉంది. ఆ తరువాత పార్టీ కండువా కప్పుకుంటారని అంటున్నారు. పొంగులేటితో పాటు మరికొంత మంది నాయకులు కూడా బీజేపీ కండువా కప్పుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.అయితే బీజేపీలోకి వచ్చే నాయకుల వివరాలు ముందుగానే తెలుసుకోనున్నారు. టికెట్ ఆశించి వచ్చే నాయకులకు కమిట్ అయితే లాభిస్తుందా..? నష్టం చేకూరుతుందా..? అనేది సర్వే చేయించనున్నారు. పార్టీ కోసం ఇంతకాలం పనిచేసిన కొందరు తమను కాదని వేరొకరికి టికెట్ ఇస్తే తమ పరిస్థితేంటి..? అన్న సమస్య ఎదురవుతుంది. అలాంటి పరిస్థితుల్లో వారిని ఎలా బుజ్జగించాలి..? అనేది తేల్చనున్నారు.మరోవైపు ప్రజా నాడి తెలుసుకునేందుకు బీజేపీ మరోసారి సర్వే చేయిస్తోందట. కొన్ని ప్రాంతాల్లో బీజేపీకి అనుకూల పవనాలు ఉన్నా..మరికొన్ని చోట్ల మాత్రం పటిష్టంగా మారాల్సి ఉంది. అయితే అలాంటి చోట్ల ఎలాంటి హామీలు ఇస్తే ప్రజలు బీజేపీని ఆదరిస్తారు..? అనే విషయాలు తెలుసుకోనున్నారు. ఇప్పటికే సంవత్సరం పాటు ఉచిత బియ్యాన్ని కేంద్రం ప్రకటించిందని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ప్రచారం చేయనున్నారు. దీంతో కొంతవరకైనా ఈ ప్రచారం మేలు చేస్తుందని భావిస్తున్నారు.

## సీఎస్ సోమేశ్ కుమార్‌పై తాము మొదటి నుండి ఫిర్యాదు చేస్తున్నాం

### -టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ జనవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: సీఎస్ సోమేశ్ కుమార్‌పై తాము మొదటి నుండి ఫిర్యాదు చేస్తున్నామని, ఇక్కడ ఉన్న వాళ్ళను కాదని ఏపీక్యాడర్ అధికారిని సీఎస్ చేయడం ఏంటీ అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. కొందరు అధికారులు కేసీఆర్ అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని చెప్పారు. కేసీఆర్‌కు అనుకూలంగా పనిచేసిన వారికే పోస్టింగ్‌లని, టాప్ 15 ఐఏఎస్, ఐపీఎస్ అధికారులంతా బీహారీ వాళ్లేనన్నారు. ఇప్పటికైనా ఇక్కడి వారికీ అవకాశం ఇవ్వాలని ఆయన సూచించారు. రేపు , ఎల్లుండి ఇంచార్జి మానిక్ రావు థాక్రే హైదరాబాద్‌లో ఉంటారని తెలిపారు. వరుసగా రెండు రోజులపాటు నేతలతో సమావేశాలు ఉంటాయన్నారు. పీఏసీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ, డీసీసీ నేతలతో, వివిధ కమిటీ లతో మాట్లాడుతారని పేర్కొన్నారు. అనుబంధ సంఘాల నేతలతో కూడా మీటింగ్ ఉంటుందన్నారు.

## గుంతలో పడిన కారు.. ఐదుగురు మృతి.. ఒకరి పరిస్థితి విషమం

సిద్దిపేట, జనవరి 10: ప్రమాదవశాత్తు ఓ గుంతలో కారు పడిపోయింది.ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. ఈ ప్రమాదం సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం మునిపడ మల్లన్న ఆలయం వద్ద జరిగింది. మునిగడప మల్లన్న గుడి మూలమలుపు వద్దనున్న గుంతలో కారు పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఆరుగురు వ్యక్తులు ఉన్నారు. ఇద్దరు గాయపడగా.. ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మరొకరు మృతి చెందారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడగా.. పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతులకు సంబంధించి వివరాలు తెలియరాలేదు. మృతులు ఎక్కడికి చెందిన వారు ఎక్కడికి వెళ్తున్నారనే వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

# దళిత బహుజన మేధావులపై భౌతిక దాడులు నశించాలి

**–మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ**

హైదరాబాద్ జనవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ ప్రాంతంలో అనేక గ్రామాలలో బ్రాహ్మణ వర్గాలు బిసి యువతను రచ్చగొట్టి బహుజన మేధావులపైన దాడులు చేయిస్తున్నారు ఈ పద్దతి మానుకోవాలని లేదంటే రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య పెరిగే అవకాశాలు ఉన్నాయని శ్రీకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రాజ్యాంగం అందరికీ జీవించే హక్కు,మత హక్కు,తమయొక్క అభిప్రాయాలు బహిరంగసభ ల్లో చెప్పే అవకాశాలు ఉన్నందున ఎవరి అభిప్రాయాలు వాళ్లు చెప్పారు.ఒక వేళ ఎవరికైనా ఇబ్బంది జరిగితే వాళ్ల న్యాయ వ్యవస్థ ద్వార సదరు సంస్థ, లేక వ్యక్తుల పైన చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కులు కూడ రాజ్యాంగం మనకు ఇచ్చింది. దాన్ని అతిక్రమించి నేడు బహుజన మేధావులపైన, వారి కుటుంబ సభ్యుల మీద భౌతిక దాడులు చేయడం అత్యంత శోచనీయం బాధాకరమన్నారు. కనుక దళితుల పైన, బహుజన మేధావులపైన దాడులు చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాలమహానాడు డిమాండ్ చేసింది.రాయలసీమ యూనివర్సిటీ సూపరిండెంట్ పై అట్రాసిటి తో పాటు ఇతర క్రిమినల్ కేసులు పెట్టాలి.ఒక విద్యావ్యవస్థలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న వ్యక్తులు రాజ్యాంగం ద్వార ఉద్యోగం పొందిన వ్యక్తులు బాబాసాహెబ్ కు అవమానించడం హేయమైన చర్య అని పేర్కొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. ఒకరి మృతి, పలువురికి గాయాలు



మేడిపల్లి , జనవరి 10:జగిత్యాల – నిజామాబాద్ జాతీయ రహదారిపై మేడిపల్లి వద్ద మంగళవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల వైపు నుండి కోరుట్ల వైపు వెళ్తున్న హుందాయి వెన్యూ కార్ టీ–ఎస్ 21 ఎల్ 3498, కోరుట్ల వైపు నుండి జగిత్యాల వైపు వెళ్తున్న ఖాళీ లారీ 18 టి 7272 కారు ఎదురెదురుగా ఢీకొనడంతో పలువురికి తీవ్రగాయాలయ్యాయి. లారీ అదే వేగంతో చెట్టుకు ఢీకొంది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్‌కు, క్లీనర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కారు లారీని ఢీకొని అదే వేగంతో ఎదురుగా కోరుట్ల వైపు బియ్యంతో వెళ్తున్న ప్యాసింజర్ ఆటోని సైతం వెనుక నుంచి బలంగా ఢీకొనడంతో ఆటోలో ఉన్న ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. కారు వేగం తీవ్రతకు కారు నుజ్జు నుజ్జు అయింది. కారు భాగాలు ఊడిపోయి రోడ్డుపై పడ్డాయి. కారు కోరుట్ల మండలం ధర్మారంకు చెందిందని స్థానికులు తెలిపారు.

కారు నడుపుతున్న వ్యక్తి ధర్మారం గ్రామానికి చెందిన ఇప్ప లింగారెడ్డి, పక్కన కూర్చున్న వ్యక్తి కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన ఇప్ప రమేష్‌లుగా గుర్తించారు. కారు నడుపుతున్న వ్యక్తి ఇప్ప లింగారెడ్డికి తీవ్రగాయాలు కాగా, క్షతగాత్రులను కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కారు నడుపుతున్న లింగారెడ్డి (41) మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సిరికొండ గ్రామానికి చెందిన ఇప్ప రమేష్ (35) గల్ఫ్ దేశం వెళ్లి ఇటీ–వల తిరిగి వచ్చారు. ఈనెల 16న బెహరాన్ దేశం వెళ్లనున్నట్లు సమాచారం. రమేష్ భార్య డెలివరీ కోసం ఆసుపత్రిలో చేరగా, ప్రమాద విషయం తెలిసి బోరున విలపిస్తున్నట్లు బంధువులు తెలిపారు. ఆటోలో ఉన్న ఇద్దరు వ్యక్తులు, లారీ డ్రైవర్ క్లీనర్ కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# ఈశాన్య ప్రాంతంలో ఎంఎస్ఎంఈల ముఖ్యమైన పాత్ర

న్యూఢిల్లీ, జనవరి 10:త్రిపురలోని అగర్తలాలో జరిగిన ఈశాన్య ప్రాంతంలో ఎంఎస్ఎంఈల స్థిరమైన అభివృద్ధిపై ప్రాంతీయ సదస్సుకు కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రి శ్రీ నారాయణ్ రాణేతో పాటు త్రిపుర ముఖ్యమంత్రి ప్రొ. (డా.) మాణిక్ సాహా, కేంద్ర సహాయ మంత్రి శ్రీ భాను ప్రతాప్ సింగ్ వర్మలు అధ్యక్షత వహించారు. మంత్రిత్వ శాఖలోని వివిధ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ ఈ సదస్సును నిర్వహించింది. కాన్ఫరెన్స్‌లో శ్రీ నారాయణ్ రాణే ప్రసంగిస్తూ..ఈశాన్య ప్రాంతంలో ఎంఎస్ఎంఈల యొక్క ముఖ్యమైన పాత్రను మరియు భారతదేశాన్ని 'స్వయం ఆధారితంగా మార్చడంలో వాటి సహకారాన్ని తెలిపారు. త్రిపుర వ్యవసాయోత్పత్తుల భూమి అని మరియు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలలో ఎంఎస్ఎంఈలకు అపార అవకాశం ఉందని చెప్పారు. ఇప్పటికే ఉన్న పరిశ్రమలను బలోపేతం చేస్తూ ఎంఎస్ఎంఈలకు మరిన్ని పర్యాటక అవకాశాలను అభివృద్ధి చేయాలని త్రిపుర ప్రభుత్వానికి సూచించారు.

పారిశ్రామికవేత్తలు ఈ పథకాలను గరిష్టంగా సద్వినియోగం చేసుకోవాలని సహాయ మంత్రి శ్రీ భాను ప్రతాప్ సింగ్ వర్మ కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముఖ్యమంత్రి నాయకత్వంలో త్రిపుర రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో మరియు అంకితభావంతో కృషి చేసిందని ఆయన అన్నారు. రెండు మంత్రిత్వ శాఖల సమన్వయ ప్రయత్నాలు ఈశాన్య ప్రాంతంలో (ఎన్ఈఆర్) ఎంఎస్ఎంఈ రంగం అభివృద్ధికి మెరుగైన పర్యావరణ వ్యవస్థను ఖచ్చితంగా సృష్టిస్తాయని ఆయన చెప్పారు.

ఈ సమావేశంలో ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం మరియు త్రిపుర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖులు ప్రారంభించిన వాటిలో ఆర్ఏఎంపీ (రైజింగ్ అండ్ ఎక్సెలరేటింగ్ అండ్ ఎంఎస్ఎంఈ పెర్ఫామెన్స్ ) పోర్టల్, ఉద్యమం శక్తి కింద ఎన్ఈఆర్ పోర్టల్‌ను లింక్ చేయడం, గోమతి సిటీ గ్యాస్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం, స్ఫూర్తి పథకం కింద వెస్ట్ త్రిపుర వెదురు మ్యాట్ క్లస్టర్ ప్రారంభోత్సవం మరియు కెవిఐసీ (ఖాదీ ఓ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్) మరియు టికెవిఐబీ (త్రిపుర ఖాదీ ఓ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్) కొత్త భవనం ప్రారంభోత్సవాలు ఉన్నాయి. విడిపిలు, సీఈఓల కాన్ఫరెన్స్ వంటి వివిధ కార్యకలాపాల ద్వారా జరిగిన ఈ సమావేశం..ఎన్ఈఆర్‌కు చెందిన ఔత్సాహిక/మరియు ప్రస్తుత పారిశ్రామికవేత్తలకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, సిపిఎస్ఈలు మరియు పరిశ్రమల సంఘాల ప్రభుత్వ విభాగాలతో కలవడానికి అవసరమైన వేదికను అందించింది.

దేశంలో ఉపాధి కల్పన మరియు జీవనోపాధిని మెరుగుపరచడంలో ఎంఎస్ఎంఈ రంగం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ప్రస్తుతం ఇది 6 కోట్ల యూనిట్లతో 11 కోట్ల మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది.దేశ జీడీపీలో సుమారు 30% సహకారంతో ఆర్థిక వృద్ధికి గణనీయంగా దోహదపడుతోంది.మన ఆర్థిక వ్యవస్థపై ఎంఎస్ఎంఈల ప్రభావం దృష్ట్యా యువతలో వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి మరియు 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించడానికి భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో వారు సమగ్ర పాత్ర పోషించే అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి కేంద్రీకృత ప్రయత్నాలు చేయడం అత్యవసరం.దేశం ఆర్థిక శ్రేయస్సు కోసం ఎంఎస్ఎంఈ రంగాన్ని పెంపొందించడం చాలా ముఖ్యం. ఎంఎస్ఎంఈల స్థిరమైన వృద్ధితో పాటు వాటిని శక్తివంతం చేయడానికి అలాగే ప్రపంచ విలువ గొలుసులకు అనుకూలంగా వాటిని మార్చేందుకు ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ కృషి చేస్తోంది.

# జిల్లా ప్రజానీకానికి క్షమాపణ చెప్పి సీఎం కేసీఆర్ ఖమ్మంలో అడుగుపెట్టాలి

**–కాంగ్రెస్ మహిళా నేత రేణుకాచౌదరి డిమాండ్**

ఖమ్మం జనవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సీఎం కేసీఆర్ ఖమ్మం జిల్లా ప్రజానీకానికి క్షమాపణ చెప్పి ఖమ్మంలో అడుగుపెట్టాలని కాంగ్రెస్ మహిళా నేత రేణుకాచౌదరి డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రేణుకా చౌదరి మీడియాతో మాట్లాడారు. "కేసీఆర్‌ను చూస్తే జాలి కలుగుతోంది.. టీఆర్ఎస్....బీఆర్ఎస్ అంట. కేసీఆర్ చివరకు జర్నలిస్టులను సైతం మోసం చేశారు. ఖమ్మం జర్నలిస్టులకు నాలుగు సార్లు స్వయంగా తండ్రి, కొడుకులు హామీ ఇచ్చి పట్టించుకోలేదు. ఛాలెంజ్ చేస్తున్నా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంపీ స్థానాలతో పాటు పది అసెంబ్లీ స్థానాలను గెలుచుకుంటాం. బీజేపీకి అడ్రస్సే లేదు. దేశంలో చరిత్రహీనులుగా మిగిలిపోయిన నేతలు కూడా నేడు కథలు చెబుతున్నారు. ఈ దేశం కోసం అనేక త్యాగాలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. దేశంలో రెండు సార్లు ఓడిపోయాం.. ఇది మా స్వయంకృతం.. అందుకు చెంపలేసుకుని ప్రజలలోకి వచ్చాం." అని రేణుకాచౌదరి వ్యాఖ్యానించారు.

ఖమ్మం జనవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సీఎం కేసీఆర్ ఖమ్మం జిల్లా ప్రజానీకానికి క్షమాపణ చెప్పి ఖమ్మంలో అడుగుపెట్టాలని కాంగ్రెస్ మహిళా నేత రేణుకాచౌదరి డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రేణుకా చౌదరి మీడియాతో మాట్లాడారు. "కేసీఆర్‌ను చూస్తే జాలి కలుగుతోంది.. టీఆర్ఎస్....బీఆర్ఎస్ అంట. కేసీఆర్ చివరకు జర్నలిస్టులను సైతం మోసం చేశారు. ఖమ్మం జర్నలిస్టులకు నాలుగు సార్లు స్వయంగా తండ్రి, కొడుకులు హామీ ఇచ్చి పట్టించుకోలేదు. ఛాలెంజ్ చేస్తున్నా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంపీ స్థానాలతో పాటు పది అసెంబ్లీ స్థానాలను గెలుచుకుంటాం. బీజేపీకి అడ్రస్సే లేదు. దేశంలో చరిత్రహీనులుగా మిగిలిపోయిన నేతలు కూడా నేడు కథలు చెబుతున్నారు. ఈ దేశం కోసం అనేక త్యాగాలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. దేశంలో రెండు సార్లు ఓడిపోయాం.. ఇది మా స్వయంకృతం.. అందుకు చెంపలేసుకుని ప్రజలలోకి వచ్చాం." అని రేణుకాచౌదరి వ్యాఖ్యానించారు.

# కంటి వెలుగును విజయవంతం చేయాలి : మంత్రి నిరంజన్ రెడ్డి




గద్వాల, జనవరి 10: వంద రోజుల కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి కోరారు. మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన కంటి వెలుగు సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇటీవల రాష్ట్రంలోని గర్భిణులకు రక్తహీనత నుంచి కాపాడేందుకు ప్రభుత్వం కిట్స్‌ను అందజేసిందని తెలిపారు. కంటిచూపుతో ప్రజలు ఇబ్బం దులు పడకుండా కంటి వెలుగు అనే బృహత్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టారని పేర్కొన్నారు. జిల్లాలోని 255 గ్రామ పంచాయతీలు, 87 మున్సిపల్ వార్డుల్లో ప్రజలకు వైద్యాధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. కంటి వెలుగు ప్రారంభం నుంచి చివరి వరకు వందరోజుల పాటు ఉత్తేజంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. ఆహార పోషక లోపాల వల్ల అంధత్వం వస్తుందన్నారు. సమావేశంలో ఎంపీ రాములు, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ఆ పిల్లలను చూశాక.. టీ షర్టే ధరించాలని డిసైడ్ అయ్యా : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, జనవరి 10:కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఎముకలు కొరికే చలిలోనూ టీ షర్ట్ ధరించి జోడో యాత్రలో పాల్గొంటున్న విషయం విదితమే. రాహుల్ టీ షర్ట్‌పై బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారు. టీ షర్ట్ లోపల థర్మల్స్ ధరిస్తున్నారని రాహుల్‌పై ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ స్పందించారు. గజ గజ వణికిస్తున్న చలిలోనూ తాను టీ షర్ట్ ఎందుకు ధరిస్తున్నాననే విషయంపై రాహుల్ వివరణ ఇచ్చారు.

బీజేపీ నాయకులు సమస్యను అర్థం చేసుకోవడంలో విఫలమయ్యారు. నేను యాత్ర ప్రారంభంలో కూడా టీ షర్ట్ ధరించాను. కేరళలో ఎక్కువ వేడి ఉండటం వల్లే అప్పుడు టీ షర్ట్ వేసుకున్నాను. నా యాత్ర మధ్యప్రదేశ్ చేరుకోగానే, కొంచెం చలిగా అనిపించింది. ఆ సమయంలో ఒక ఉదయం నా దగ్గరకు ముగ్గురు పేద పిల్లలు వచ్చారు. వారు చిరిగిన బట్టలు వేసుకున్నారు. అప్పటికే వారు చలితో వణికిపోతున్నారు. ఆరోజే నిశ్చయించుకున్నాను. నాకు చలిగా అనిపించినప్పటికీ స్వెటర్ ధరించొద్దని డిసైడ్ అయ్యాను. కేవలం టీ షర్ట్ మాత్రమే ధరించాలని నిర్ణయించుకున్నాను. ఆ పిల్లల కంటే నేనేం ఎక్కువ కాదు అని రాహుల్ పేర్కొన్నారు.

# తెలంగాణ మహిళల్లో సాధికారత పెరిగింది : మంత్రి ఎర్రబెల్లి



జనగామ , జనవరి 10: తెలంగాణ మహిళల్లో సాధికారత పెరిగిందని, మహిళలు ఆర్థికంగా, వ్యాపారులుగా ఎదుగుతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తొర్రూరు మండలంలో శ్రీ వాణి ఎడ్యుకేషనల్, సోషల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకురాలు డాక్టర్ నాగవాణి ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో విశేష కృషిచేసిన మహిళలను మంత్రి శాలువాతో సన్మానించి, అభినందించారు.

మంత్రి మాట్లాడుతూ సావిత్రిబాయి ఫూలే ఆశయాలను ముందుకు తీసుకుని పోతున్నామని పేర్కొన్నారు.

మహిళలకు అత్యంత గౌరవం ఇచ్చింది ఇద్దరే ముఖ్యమంత్రులని వారి ఒకరు ఎన్టీఆర్, మరొకరు కేసీఆర్ అని తెలిపారు. మహిళలు ఐకేపీ, స్త్రీ నిధి ద్వారా వ్యాపారాలు, పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారని వివరించారు.

కల్యాణ లక్ష్మి పథకం కింద సీఎం కేసీఆర్ పేదింటి ఆడపిల్లకు లక్షా 116 రూపాయలు మేనమామ కట్నం కింద ఇస్తున్నారని తెలిపారు.

రాష్ట్రంలోని ప్రతి ఇంటింటికి మిషన్ భగీరథ అందించడం వల్ల నీటి గోస పూర్తిగా తీరిందని పేర్కొన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని వివరించారు.

# విధులు, నిధులపై సర్పంచులకు అవగాహన కల్పించాలి : మంత్రి ఎర్రబెల్లి



వరంగల్, జనవరి 9: ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రామ పంచాయతీల్లో శాశ్వత పనులు కొనసాగుతున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జిల్లా పరిషత్ సీఈవోలు, డిప్యూటీ సీఈవోల డైరీని మంగళవారం పర్వతగిరిలో మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామానికి వస్తున్న నిధులు, జరుగుతున్న పనులు గురించి సర్పంచులకు అవగాహన కల్పించాలని సీఈవోలు, డిప్యూటీ సీఈవోలకు సూచించారు.

ఒక్కో గ్రామపంచాయతీకి ఏటా కనీసం రూ. కోటి నుంచి రెండు కోట్ల రూపాయల వరకు నిధులు వస్తున్నాయని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 15వ ఆర్థిక సంఘం ఇచ్చే నిధులకు సమానంగా పంచాయతీలకు నిధులు ఇస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అని వెల్లడించారు.

కంద్రం నుంచి మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ. 1100 కోట్లు రాష్ట్రానికి రావాల్సి ఉందని తెలిపారు. దీంతో సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సర్పంచులు ఎక్కడైనా బిల్లులు రాలేదని చెప్తే గ్రామ కార్యదర్శులు స్పందించి సరైన సమాచారం అందజేయాలని సూచించారు.

పంచాయతీకి ట్రాక్టర్ల కేటాయించడం వల్ల పంచాయతీకి ఆదాయం సమకూరుతుందన్నారు. గ్రామపంచాయతీలకు భవనాలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, ట్రాక్టర్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు వంటి ఆస్తులు శాశ్వతంగా ఉండే విధంగా ఏర్పాటు కావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బి రాఘవేంద్రరావు, ఉపాధ్యక్షులు నరసింహులు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ట్రస్టు భవన్ లో చంద్రబాబు దశమహా విద్యాపూర్వక నవ చండీయాగం

హైదరాబాద్ జనవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఎన్టీఆర్ ట్రస్టు భవన్ లో తెలంగాణ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో దశమహా విద్యాపూర్వక నవ చండీయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీపీ నేతలు రావుల చంద్రశేఖర్ రెడ్డి అరవిందకుమార్ గౌడ్ నర్సిరెడ్డి స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు

# వారం రోజులలోగా తమ పనితీరును మెరుగుపరుచుకుని లక్ష్యాలను అధిగమించాలి




మెదక్, జనవరి 10:(నేటినిజం ప్రతినిధి):బ్యాంకు లింకేజిలో మండలాలకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో అధిగమించుటలో సహాయ ప్రాజెక్ట్ మేనేజర్లు, కమ్యూనిటీ కో–ఆర్డినేటర్లు, విలేజ్ ఆర్గనైజర్ అసిస్టెంట్ లు అంకితభావంతో పనిచేయాలని డిఆర్ డిఓ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం స్థానిక జిల్లా సమాఖ్య భవన్ లో బ్యాంకు లింకేజి పై మండలాల వారీగా సమీక్షిస్తూ చిల్పిచెడ్, కొల్చారం, టేక్మాల్, ఎల్దుర్తి మండలాలలో ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. వారం రోజులలోగా తమ పనితీరును మెరుగుపరుచుకుని లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. ఈ సమావేశం లో అదనపు డిఆర్ డిఓ భీమయ్య, డి.పి .ఎం. జాన్ కెనెడీ, ఆఖఓ బ్యాంక్ లింకేజి ఇంచార్జ్ అధికారి పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు

మహబూబాబాద్, జనవరి 10: (నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో 33/11కెవి విద్యుత్ కేంద్రంలో బుధవారం ఉదయం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు నిర్వహిస్తున్నట్లు ఏన్ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరమ్ చైర్పర్సన్ సత్యనారాయణ, ట్రాన్స్‌కో ఏఈ రమేష్ బాబు లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ పునఃరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చటం, ఓల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలున్న మీటర్లు మార్చటం, నూతన సర్వీసుల మంజూరు,అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకం కన్నా హెచ్చు మొత్తంలో బిల్లులు, కేటగిరీ మార్పు, సర్వీస్ రద్దు మొదలగు సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. పై సమస్యలున్న పెద్దవంగర మండలంలోని విద్యుత్ వినియోగదారులు బుధవారం జరుగనున్న లోకల్ కోర్టును సద్వినియోగం చేసుకోవాలని వారు ప్రకటనలో కోరారు.

# జగన్ ప్రజాసమస్యలు పక్కనపెట్టి భూములు, కాంట్రాక్టులు కట్టబెట్టే పనిలో జగన్

**- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**

అమరావతి జనవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: జగన్ ప్రజాసమస్యలను పూర్తిగా పక్కనపెట్టేశారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. తన బినామీలు, వారి సంస్థలకు రూ. వేల కోట్ల విలువైన భూములు, కాంట్రాక్టులు కట్టబెట్టే పనిలో నిమగ్నమయ్యారని ఆయన ఆరోపించారు. నెల్లూరు జిల్లా గుడ్లూరులోని 4,827 ఎకరాలను ఓ కంపెనీకి కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేశారని పేర్కొన్నారు. కేసు విచారణలో ఉండగానే గెజిట్ నోటిఫికేషన్‌తో భూముల స్వాధీనానికి జగన్ ఆరాటపడుతున్నారని వ్యాఖ్యానించారు.

# 10వ తరగతిలో 10 జిపిఎ సాధించిన ప్రతి విద్యార్థికి రూ.10 వేలు గిఫ్ట్..

సిద్దిపేట, జనవరి 10: పదవ తరగతిలో 10 జిపిఎ సాధించిన ప్రతి విద్యార్థికి రూ.10 వేలు రివార్డ్ ఇవ్వనున్నట్టు మంత్రి హరీష్ రావు ప్రకటించారు.. అలాగే 100 శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలకు రూ.25 వేలు అందిస్తామని పేర్కొన్నారు..10వ తరగతి విద్యార్థులు బోర్డు పరీక్షకు ప్రిపేర్ కావడంపై జరిగిన సమీక్షా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ, 10వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలనే లక్ష్యంతో ఒక్కో ఉపాధ్యాయుడు, ప్రజాప్రతినిధి ఒక్కొక్కరు 10 మంది విద్యార్థులను దత్తత తీసుకోవాలని మంత్రి సూచించారు. 10వ తరగతి విద్యార్థుల కోసం జిల్లా యంత్రాంగం డిజిటల్ కంటెంట్‌ను సిద్ధం చేస్తోందని, దీని వల్ల విద్యార్థులు పరీక్షలకు మరింత మెరుగ్గా సన్నద్ధమవుతారని హరీష్ రావు తెలిపారు. విద్యార్థుల కోసం మెటీరియల్ సిద్ధం చేయడమే కాకుండా ప్రతి చాప్టర్‌లో క్యూఆర్ కోడ్ ఉంటుందని మంత్రి తెలిపారు. విద్యార్థులు ప్రతి అధ్యాయం కోసం ప్రత్యేకంగా బోర్డు పరీక్షల కోసం రూపొందించిన డిజిటల్ కంటెంట్‌ను యాక్సెస్ చేయవచ్చు. జిల్లాలో 10 వేల మందికి పైగా 10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్, డిజిటల్ కంటెంట్ అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వి రోజా శర్మ, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ తదితరులుఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మునిగడపలో ఘోర రోడ్డు ప్రమాదం: ఐదుగురు దుర్మరణం

సిద్దిపేట జనవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: జిల్లాలోని జగదేవ్‌పూర్ మండలం మునిగడపలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కల్వర్ట్‌ను ఢీకొని కారు కాలువలో పడ్డ ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. మృతులు సమ్మయ్య, స్రవంతి, లోకేష్, రాజమణి, భవ్యశ్రీ గుర్తించారు. మృతులు యాదాద్రి జిల్లా బీబీనగర్ వాసులుగా పోలీసులు గుర్తించారు. వేములవాడ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.



# 28న తిరుచానూరు శ్రీ పద్మావతి ఆలయంలో రథసప్తమి వేడుకలు

తిరుపతి, జనవరి 10: ఈనెల 28న తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో రథసప్తమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ఏడు ప్రధాన వాహనాలపై ఊరేగి భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు సూర్యప్రభ వాహనం, 8.30 నుంచి 9.30 గంటల వరకు హంస వాహనంపై ఊరేగుతారని అన్నారు.

ఉదయం 10 నుంచి 11 గంటల వరకు అశ్వ వాహనం, 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు గరుడ వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు చిన్నశేష వాహనం, సాయంత్రం 6 నుంచి రాత్రి 7 గంటల వరకు చంద్రప్రభ వాహనంపై ఊరేగుతారని పేర్కొన్నారు. రాత్రి 8.30నుంచి 9.30 గంటల వరకు గజ వాహన సేవ నిర్వహిస్తారని వివరించారు. సాయంత్రం 3.30 నుంచి 4.30 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలోని శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహిస్తామన్నారు.

ఈసందర్భంగా అమ్మవారి ఆలయంలో నిర్వహించే ఆర్జిత కల్యాణోత్సవం, సామవేద పుష్పాంజలి, సహస్రదీపాలంకార సేవలను రద్దు చేసినట్లు వివరించారు. .తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం పక్కన ఉన్న శ్రీ సూర్యనారాయణ స్వామివారి ఆలయంలో ఉదయం 6.00 నుంచి 7.00 గంటల వరకు స్వామివారు అశ్వవాహనంపై ఊరేగుతారని వెల్లడించారు. రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని జనవరి 24న ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్లు టీటీడీ వెల్లడించింది .

# రామూర్తి నాయక్ ఆధ్వర్యంలో రేణుక చౌదరికి ఘనంగా సన్మానం



ఖమ్మం, జనవరి 10: (నేటినిజం ప్రతినిధి): టీపీసీసీ సభ్యులు ధరావత్ రామూర్తి నాయక్ ఆధ్వర్యంలో మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరికి స్వాగతం పలుకుతూ ఖమ్మం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రేణుక చౌదరికి సన్మాన సభ చేశారు. ఈ కార్యక్రమంలో కట్ల రంగారావు, పగడాల మంజుల, నున్నా కృష్ణయ్య, చంద్ర ప్రకాష్, సింగరేణి కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏన్కూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్, భద్రు, చెరుకూరి కిరణ్ నాయక్, గోపాల్, గడ్డం వెంకటేశ్వర్లు, కట్ల నాగరాజు, ఉప్పెర్ల ఆనంద్, ప్రసాద్, నరసింహారావు, వాంకుడోత్ కిషన్ నాయక్, రాజేష్, రాంబాబు నాయక్, వీరబాబు, సామ్యా నాయక్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల సమావేశానికి యువత ముందుండాలి



ఖమ్మం, జనవరి 10: (నేటినిజం ప్రతినిధి): బుదవారం ఉదయం 10 గంటలకు వీడియోస్ కాలనీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మరియు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, హాజరుకానున్నారు. కావున ఇట్టి సమావేశానికి "ఖమ్మం పట్టణ" బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు అందరూ తప్పక హాజరై విజయవంతం చేయవలసిందిగా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువజన జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య కోరారు.

# బొగ్గు గనులలో ప్రముఖ మైనింగ్ డెవలపర్లు, ఆపరేటర్ల నియామకం

న్యూఢిల్లీ, జనవరి 10:దేశీయంగా బొగ్గు ఉత్పత్తిని పెంచి, దిగుమతిపై ఆధారపడటాన్ని వీలైనంత వరకు తగ్గించడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ వివిధ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఓపెన్ గ్లోబల్ టెండర్ల ద్వారా బొగ్గు గనులలో పేరు గాంచిన మైనింగ్ డెవలపర్స్ కమ్ ఆపరేటర్లను (ఎండీఓలను) నియమించుకోవాలని నిర్ణయించింది. 25 సంవత్సరాలు లేదా మైన్ జీవిత కాలం (ఉత్పత్తి కార్యకలాపాలు జరిగేంత కాలం) ఏది తక్కువైతే అది వర్తించేలా ఈ నియమకం జరపుతోంది. ప్రభుత్వ యాజమాన్యంలోని బొగ్గు గనుల సంస్థలో 15 గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టల ఉన్నాయి. ఎండీఓల ద్వారా ఉత్పత్తి గరిష్ఠీకరణ చర్యలు అమలు చేయడం కోసం దాదాపు రూ.20600 కోట్ల పెట్టుబడిని వినియోగించాలని సంస్థ యోచిస్తోంది. ఇందులో అత్యధిక మొత్తాన్ని భూసేకరణ, పునరావాసం, పునరావాస సమస్యల నివారణ మరియు కొన్ని సందర్భాల్లో రైల్వే సైడింగ్ వంటి అంశాలకు వెచ్చించనున్నారు. దాదాపు 169 మిలియన్ టన్నుల (ఎంటీల) మొత్తం రేటింగ్ సామర్థ్యం కలిగిన ఈ పదిహేను ప్రాజెక్టలలో పదకొండు ఓపెన్‌కాస్ట్ మరియు నాలుగు భూగర్భ గనులు ఉన్నాయి. ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల సామర్థ్యం దాదాపు 165 మిలియన్ టన్నులు కాగా, మిగిలిన మొత్తం భూగర్భ ప్రాజెక్టులకు సంబంధించినది.

ఆర్థికంగా లాభదాయకంగా ఉండేలా కార్యకలాపాలు..

ఎండీఓలు ఆమోదించిన మైనింగ్ ప్లాన్‌కు అనుగుణంగా తవ్వకాలు జరిపి బొగ్గు కంపెనీలకు సరఫరా చేస్తారు. ఎండీఓలు పరస్పరం ప్రయోజనకరమైన సాంకేతికతను అందుబాటులోకి తేవడం, ఆర్థికంగా లాభదాయకంగా ఉండేలా కార్యకలాపాలు నిర్వహిస్తాయి. ఉత్పత్తిని గణనీయంగా పెంచుతాయి. ఈ సంస్థలకు అందించే కాంట్రాక్టులు దీర్ఘకాలిక ప్రాతిపదికన ఉన్నందున, గని ప్రాజెక్టుల వద్ద అనుబంధ మౌలిక సదుపాయాలను కూడా ఈ ప్రైవేట్ కంపెనీలచే అభివృద్ధి చేయబడతాయి. ఈ సంస్థలు పరిశోధన, అభివృద్ధి సమస్యలు, భూసేకరణ, పర్యావరణ క్లియరెన్స్‌లు, రాష్ట్ర మరియు కేంద్ర కాలుష్య బోర్డులతో సమన్వయాన్ని సులభతరం చేస్తాయి. కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) తొమ్మిది బొగ్గు ప్రాజెక్టులకు మైన్ డెవలపర్ కమ్ ఆపరేటర్ మోడ్ ఎంగేజ్‌మెంట్ అంగీకార పత్రాలను జారీ చేసింది. మొత్తంగా, ఈ ప్రాజెక్టులు సంవత్సరానికి దాదాపు 127 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. మిగిలిన ఆరు ప్రాజెక్టులు టెండర్ల ప్రక్రియ వివిధ దశల్లో ఉన్నాయి.

# విద్యార్థుల్లో ఆసక్తి పెంచేలా బోధన చేయాలి : మంత్రి సబితా ఇంద్రారెడ్డి



వికారాబాద్, జనవరి 10: విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. వికారాబాద్ నియోజకవర్గం మోమిన్ పెట్ మండలం,చంద్రయాన్ పల్లిలో రూ. 2 .05 లక్షలతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అదనపు గదులు, ప్రయోగశాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలో మాణిక్యాలు ఉంటారని వారిని సాన బెడితే అణిముత్యాలు లాంటి విద్యార్థులు బయటకు వస్తారని అన్నారు.

గతంలో అమ్మాయిలను చదివించటం కష్టంగా ఉండేదని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతుల వల్ల నేడు విశ్వవిద్యాలయాలు అమ్మాయిలతో నిండి పోయాయని తెలిపారు. ఓయూలో 70 శాతం,కాకతీయ యూనివర్సిటీ లో 80 శాతం విద్యార్థినిలతో నిండిపోయాయని పేర్కొన్నారు. విద్యార్థులకు చదువును మించిన ఆస్తి ఏమి ఉండదని,బాగా చదివి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఇందులో భాగంగా గురుకులాలు, కేజీబీవీ పాఠశాలలు నెలకొల్పి వాటిని ఇంటర్ వరకు అప్ గ్రేడ్ చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి , ఎంపీ రంజిత్ రెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, ,అడిషనల్ కలెక్టర్, డీఈవో , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సాగునీటి వనరులతో రైతుల్లో పెరిగిన ఆత్మవిశ్వాసం : మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి, జనవరి 10: తెలంగాణలో సాగునీటి వనరుల పెరుగుదలతో రైతుల్లో వ్యవసాయం పట్ల ఆత్మవిశ్వాసం పెరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి సమీపంలోని ఈదుల చెరువు నుంచి రూ.92 లక్షలతో మెట్పల్లి, రంగంగడ్డ, నందిమల్ల గడ్డ, మేగ్యాతండాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. అదేవిధంగా రూ.8 లక్షలతో మెట్‌పల్లిలో నిర్మించిన రీడింగ్ రూమ్ ను మంత్రి ప్రారంభించారు.

మంత్రి మాట్లాడుతూ ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే లక్ష్యం గా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మెట్ పల్లి మినీ ఎత్తిపోతల వల్ల 2 వేల ఎకరాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు.కాలువల ద్వారా నీళ్లు అందని ప్రాంతాలకు మినీ ఎత్తిపోతల పథకాలతో చెరువులు, కుంటలు నింపి సాగునీరు అందుబాటులోకి తెస్తున్నామని వెల్లడించారు.

ఈదుల చెరువు నుంచి రూ.92 లక్షలతో మినీ లిఫ్ట్ ఏర్పాటుచేస్తామని అన్నారు.పట్టణ సమీపంలో ఉన్న రైతులు సాగునీటి రాకతో కూరగాయలు, ఆకుకూరల సాగు, పాడిపశువులతో ఆదాయం పొందుతున్నారని మంత్రి వివరించారు . ఇప్పటి వరకు 65 మినీ ఎత్తిపోతల పథకాల ఏర్పాటు చేయడం రాష్ట్రంలోనే రికార్డు అని తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీఎస్ఆర్ నిధులతో ఎత్తిపోతలు పూర్తిచేస్తున్నామని వివరించారు.

# ఇరవై ఆరో జాతీయ యువజనోత్సవాన్ని జనవరి 12వ తేదీ నాడు కర్నాటక లోనిహుబ్బళ్ళిలో ప్రారంభించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 10:ఇరవై ఆరో జాతీయ యువజనోత్సవాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కర్నాటక లోని హుబ్బళ్ళి లో 2023 జనవరి 12వ తేదీ నాడు సాయంత్రం 4 గంటల వేళ లో ప్రారంభిం చను న్నారు. స్వామి వివేకనందుల వారి ఆదర్శాల ను, బోధనల ను మరియు వారి తోడ్పాటుల ను గౌరవించుకోవడం కోసం ఆయన జయంతి నాడు పాటించే 'జాతీయ యువజన దినం' రోజు ననే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైంది.

ప్రతిభావంతులైన మన యువత కు జాతీయ స్థాయి లో అవగాహన ను ఏర్పరచడం తో పాటు గా దేశ నిర్మాణం దిశ గా పాటుపడేటట్టు వారిని ఉత్సాహవంతుల ను చేయడం కోసం ప్రతి ఏటా ఈ యువజనోత్సవాన్ని నిర్వహించడం జరుగుత ఎన్నది. దేశం లోని అన్ని ప్రాంతాల విభిన్న సంస్కృతుల ను ఒకే వేదిక మీద కు ఈ కార్యక్రమం తీసుకు రావడమే కాకుండా ఈ ఉత్సవం లో పాలుపంచుకొనే వారి ని 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' భావన తో పెనవేస్తుంది. ఈ సంవత్సరం లో, ఈ ఉత్సవాన్ని జనవరి 12వ తేదీ మొదలుకొని 16వ తేదీ వరకు కర్నాటక లోని హుబ్బళ్ళి –ధారవాడ లలో నిర్వహించనున్నారు. 'వికసిత్ యువా, వికసిత్ భారత్' అనేది ఈ ఉత్సవానికి ఇతివృత్తం గా ఉండబోతోంది. ఈ ఉత్సవం లో భాగం గా యువజన శిఖర సమ్మేళనం కొలువుదీరుతుంది. ఈ సమిట్ జి20, ఇంకా వై20 ల ద్వారా స్ఫూర్తి ని పొందే అయిదు ఇతివృత్తాల పై సర్వ సభ్య చర్చల కు సాక్షి గా నిలుస్తుంది. చర్చాంశాల లో పని యొక్క భవిష్యత్తు, పరిశ్రమ, నూతన ఆవిష్కరణ లు మరియు 21వ శతాబ్ది లో నైపుణ్యాలు; జలవాయు పరివర్తన, ఇంకా వైపరీత్యాల తాలూకు నష్ట భయాన్ని తగ్గించడం; శాంతి ని స్థాపించడం మరియు సర్దుబాటు చేయడం; ప్రజాస్వామ్యం లోను, పాలన లోను యువత ప్రధాన పాత్ర ను పోషించే ఉమ్మడి భవిష్యత్తు; ఆరోగ్యం మరియు శ్రేయస్సు వంటివి ఉంటాయి. అరవై మంది కి పైగా నిపుణులు ఈ శిఖర సమ్మేళనం లో పాలుపంచుకొంటారు. ఈ ఉత్సవాల లో స్పర్ధాత్మక కార్యక్ర మాల తో పాటు పోటీ కి తావు ఉండని అటువంటి కార్య క్రమాల ను అనే కం గా నిర్వహించడం జరుగుతుంది. స్పర్ధాత్మక కార్యక్రమాల లో జానపద నృత్యాలు మరియు లోకగీతాలు ఉంటాయి. స్థానిక సంప్రదాయాల కు ఉత్తేజాన్ని అందించేందుకు ఈ విధమైనటువంటి కార్యక్రమాల ను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఇక నాన్–కాంపిటీటివ్ ఈవెంట్స్ లో భాగం గా 'యోగథన్' ఉంటుంది. యోగ చేసేందుకు 10 లక్షల మంది ని సమీకరించాలి అనేది దీని ధ్యేయం గా ఉంది. దేశవాళీ క్రీడల ను మరి యు రణవిద్యల ను ఎనిమిదింటి ని జాతీయ స్థాయి ప్రదర్శనకారులు ఈ సందర్భం లో ఆవిష్కరించనున్నారు. ఇతర ఆకర్షణల లో మిగతా అంశాల తో పాటు ఆహార ఉత్సవం, యువ చిత్రకారుల శిబిరం, సాహసిక క్రీడా కార్యకలాపాలు, మీా సైన్యాన్ని, నౌకా దళాన్ని మరియు వాయు సేన ను గురించి తెలుసుకోండి అనే సందేశం తో ఏర్పాటు చేసే ప్రత్యేక శిబిరాలు వంటివి ఉంటాయి.

# సీఎం కేసీఆర్ లక్ష్యాన్ని సాకారం చేద్దాం : మంత్రి కొప్పుల



జగిత్యాల, జనవరి 10:అంధత్వ నివారణ కోసం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసి సీఎం కేసీఆర్ లక్ష్యాన్ని సాకారం చేద్దామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం జగిత్యాల కలెక్టరేట్ లో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కంటి వెలుగు కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి మాట్లాడారు.

రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలు దూరం చేసి అంధత్వరహిత తెలంగాణగా మార్చడానికి రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు కేంద్రంగా క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్రంలో అవసరం ఉన్న అందరికీ కంప్యూటరైజ్డ్ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కండ్లద్దాలు, మందులు అందించాలని అధికారులకు సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వామ్యులు కావాలని కోరారు.

మొదటి విడత కంటి వెలుగు స్ఫూర్తితో రెండో విడతను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని తెలిపారు. రేషన్ షాపులు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో క్యాంపులు నిర్వహించాలన్నారు. అనంతరం కంటి వెలుగు క్యాంపుల వివరాల బుక్‌లెట్‌ను మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, విద్యాసాగర్ రావు, జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేశ్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి, జిల్లా కలెక్టర్ రవి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి కార్మికుడూ గుర్తింపు కార్డు తీసుకోవాలి

హైదరాబాద్, జనవరి 10: అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఏదైనా ఆపద సంభవిస్తే కార్మికశాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందుతుందని, దీనికోసం ప్రతి ఒక్కరూ కార్మిక గుర్తింపు కార్డును పొందాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సూచించారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని గౌతమ్‌నగర్ బస్తీకి చెందిన గుంటి నాగరాజు ఇటీవల ప్రమాదవశాత్తూ మృతి చెందగా కార్మికశాఖ నుంచి రూ.6.30లక్షలు నష్ట పరిహారంగా అందాయి.

దీనికి సంబంధించిన చెక్కును ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేతులమీదుగా సోమవారం బాధితుడి సతీమణి గుంటి జ్యోతికి అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రతి కార్మకుడూ గుర్తింపు కార్డును తప్పకుండా తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ కార్మిక గుర్తింపు కార్డును తీసుకోవాలని, ఈ కార్డును కలిగి ఉంటే అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మామిడి నర్సింగరావు, నగేశ్‌సాగర్, అబ్దుల్ ఘనీ. సుధాకర్‌రెడ్డి. ఓర్సుశ్రీను, సంపంగి కిరణ్, అశోక్, చెన్నయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షాపె చర్చ 2023 ఏర్పాట్లను సమీక్షించిన శ్రీ ధర్మేంద్ర ప్రధాన్



న్యూఢిల్లీ, జనవరి 10:పరీక్షా పె చర్చ 2023కు జరుగుతున్న ఏర్పాట్లను కేంద్ర విద్య, నైపుణ్యాల అభివృద్ధి ఉ వ్యవస్థాపకత మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్, విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రులు శ్రీమతి అన్నపూర్ణా దేవి, డాక్టర్ సుభాష్ సర్కార్‌తో కలిసి సమీక్షించారు.

పాఠశాల విద్యఉ అక్షరాస్యత, డిఓఎస్ఇఎల్ విభాగం కార్యదర్శి శ్రీ సంజయ్ కుమార్, సమాచారఉ ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అపూర్వ చంద్ర, విద్యా మంత్రిత్వ శాఖ, సమాచార ఉ ప్రసార మంత్రిత్వ శాఖ, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ఎన్‌సిఇఆర్‌టి, సిబిఎస్ఇ, ఎన్‌విఎస్, కేంద్రీయ విద్యాలయ సంగఠన్ ఉ మై గవ్ కు చెందిన సీనియర్ అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

పిపిసి 2023 సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సంభాషణలను మరింత విస్తృతంగా లోతుగా చేయాలని సమావేశంలో మంత్రి పిలుపిచ్చారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించే పిపిసి 2023 పరీక్షా కాలానికి ముందు విద్యార్థులకు ప్రేరణను, శక్తిని ఇస్తుందని శ్రీ ప్రధాన్ అన్నారు.

# ఉపగ్రహ ట్యూనర్‌లతో కూడిన డిజిటల్ టెలివిజన్ రిసీవర్‌ల ప్రమాణాలను ప్రచురించిన బిఐఎస్

న్యూఢిల్లీ, జనవరి 10:ఎలక్ట్రానిక్స్ విభాగంలో మూడు ముఖ్యమైన భారతీయ ప్రమాణాలను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రచురించింది. ఉపగ్రహ ట్యూనర్‌లలో డిజిటల్ టెలివిజన్ రిసీవర్‌ల కోసం భారతీయ ప్రమాణం మొదటిది. భారతీయ ప్రమాణాల బ్యూరో దాని సాంకేతిక కమిటీ ద్వారా ఉపగ్రహ ట్యూనర్‌లతో కూడిన టెలివిజన్ కోసం ఇండియన్ స్టాండర్డ్ ఐఎస్ 18112:2022 స్పెసిఫికేషన్‌ను ప్రచురించింది. ఈ భారతీయ ప్రమాణం ప్రకారం తయారు చేయబడిన టీవీలు భవనం యొక్క రూఫ్ టాప్/సైడ్ వాల్‌లో అనువైన ప్రదేశంలో అమర్చబడిన ఎన్ఎన్‌బితో డిష్ యాంటెన్నాను కనెక్ట్ చేయడం ద్వారా ఫ్రీ–టు–ఎయిర్ టీవీ మరియు రేడియో ఛానెల్‌లను స్వీకరించడానికి వీలు కల్పిస్తాయి.

ఇది ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు, దూరదర్శన్‌లోని విద్యా విషయాలు మరియు దేశంలోని విస్తృత జనాభాకు చేరుకోవడానికి మరియు ప్రయోజనం పొందేందుకు భారతీయ సంస్కృతి కార్యక్రమాల రిపోజిటరీ గురించి జ్ఞానాన్ని ప్రసారం చేస్తుంది.

ప్రస్తుతం, దేశంలోని టెలివిజన్ (టివి) వీక్షకులు వివిధ చెల్లింపు మరియు ఉచిత ఛానెల్‌లను వీక్షించడానికి సెట్–టాప్ బాక్స్‌ను కొనుగోలు చేయాలి. దూరదర్శన్ ద్వారా ప్రసారం చేయబడిన ఫ్రీ టు ఎయిర్ ఛానెల్‌ల (ఎన్‌క్రిప్టెడ్ కాని) రిసెప్షన్ కోసం కూడా వీక్షకుడు సెట్ టాప్ బాక్స్‌ని ఉపయోగించాల్సి ఉంటుంది. ఇప్పుడు దూరదర్శన్ అనలాగ్ ట్రాన్స్‌మిషన్‌ను తొలగించే ప్రక్రియలో ఉంది. దూరదర్శన్ ద్వారా డిజిటల్ శాటిలైట్ ట్రాన్స్‌మిషన్‌ని ఉపయోగించి ఉచిత ఎయిర్ ఛానెల్‌ల ప్రసారం కొనసాగుతుంది. సెట్ టాప్ బాక్స్‌ని ఉపయోగించకుండా ఈ ఫ్రీ టు ఎయిర్ ఛానెల్‌ల స్వీకరణను ప్రారంభించడానికి, అంతర్నిర్మిత తగిన శాటిలైట్ ట్యూనర్‌తో టెలివిజన్ రిసీవర్‌ల అవసరం ఉంది.

రెండవ ప్రమాణం యూఎస్‌బి టైప్ సి రెసెప్టాకిల్స్, ప్లగ్ మరియు కేబుల్స్ కోసం ఇండియన్ స్టాండర్డ్. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఇండియన్ స్టాండర్డ్ ఐఎస్/ఐఈసీ62680–1–3:2022 యూఎస్‌బి టైప్–సి కేబుల్ మరియు కనెక్టర్ స్పెసిఫికేషన్‌ను ప్రచురించింది. ఈ భారతీయ ప్రమాణం ఇప్పటికే ఉన్న అంతర్జాతీయ ప్రమాణం ఐఈసీ62680–1–3:2022 యొక్క స్వీకరణ.

మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్, నోట్‌బుక్ వంటి వివిధ ఎలక్ట్రానిక్ పరికరాలలో ఉపయోగించడానికి యూఎస్‌బి టైప్–సి పోర్ట్, ప్లగ్ మరియు కేబుల్‌ల కోసం ఈ ప్రమాణం అవసరాలను అందిస్తుంది. ఈ ప్రమాణం దేశంలో విక్రయించే స్మార్ట్‌ఫోన్‌లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు సాధారణ ఛార్జింగ్ పరిష్కారాలను అందిస్తుంది. వినియోగదారులు కొత్త పరికరాన్ని కొనుగోలు చేసిన ప్రతిసారీ వేర్వేరు ఛార్జర్‌లను కొనుగోలు చేయనవసరం లేనందున ఇది వినియోగదారునికి ఛార్జర్‌ల సంఖ్యను తగ్గించడంలో సులభతరం చేస్తుంది. ఇ–వ్యర్థాలను తగ్గించడానికి మరియు స్థిరమైన అభివృద్ధి వైపు వెళ్లడానికి భారత ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడంలో ఇది సహాయపడుతుంది. ఇంతకుముందు వినియోగదారులు తమ వద్ద ఉన్న వివిధ ఎలక్ట్రానిక్ పరికరాల కోసం వేర్వేరు ఛార్జర్‌లను ఉపయోగించాల్సి ఉంది. ఇది అదనపు వ్యయం మరియు ఇ–వ్యర్థాల పెరుగుదల మరియు చాలా అసౌకర్యానికి దారితీస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు ఈ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాయి. మూడవ ప్రమాణం వీడియో నిఘా వ్యవస్థల కోసం భారతీయ ప్రమాణాలు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, అలారంలు మరియు ఎలక్ట్రానిక్ సెక్యూరిటీ సిస్టమ్స్‌పై సాంకేతిక కమిటీ ద్వారా సెక్యూరిటీ అప్లికేషన్‌లలో ఉపయోగం కోసం వీడియో నిఘా వ్యవస్థలపై ఇండియన్ స్టాండర్డ్ (ఐఎస్ 16910) శ్రేణిని అభివృద్ధి చేసింది. ఐఎస్ 16910 శ్రేణి ప్రమాణాలు అంతర్జాతీయ ప్రామాణిక ఐఈసీ 62676 శ్రేణి యొక్క స్వీకరణ. కెమెరా పరికరాలు, ఇంటర్‌ఫేస్‌లు, సిస్టమ్ అవసరాలు మరియు కెమెరా పరికరాల చిత్ర నాణ్యతను నిర్ధారించడానికి పరీక్షలు వంటి వీడియో నిఘా వ్యవస్థ యొక్క అన్ని అంశాలపై వివరణాత్మక రూపురేఖలను ప్రమాణం అందిస్తుంది. అలాగే సిస్టమ్ యొక్క సమర్థవంతమైన ఇన్‌స్టాలేషన్‌పై మార్గదర్శకాలను కూడా నిర్దేశిస్తుంది.



# హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రను విజయవంతం చేయండి- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, జనవరి 10:(నేటినిజం ప్రతినిధి): ఈనెల 26 నుండి నిర్వహించనున్న హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు . వేములవాడ పట్టణ , అర్బన్ , రూరల్ ముఖ్య కార్యకర్తలతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు . రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ముగింపు సందర్భంగా .. ఈ నెల 26 వ నుండి హాత్ సే హాత్ జోడో అభియాన్ సందర్భంగా ప్రతి మండలం గ్రామాలలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు . ఈ యాత్ర సందర్భంగా ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరించాలని మరియు రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భాన్ని ప్రజలకు చేతిలో చేతువేసి తెలపాలని వారన్నారు . ఈ కార్యక్రమంలో పట్టణ , అర్బన్ , రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి , పిల్లి కనకయ్య , వకులాభరణం శ్రీనివాస్ , తదితరులు ఉన్నారు

# జోషీమఠ్‌పై అత్యవసర విచారణకు సుప్రీం నిరాకరణ

డెహ్రాడూన్, జనవరి 10: ఉత్తరాఖండ్‌లోని జోషీమఠ్ పట్టణంలో ఇండ్లు కుంచించుకుపోతున్న విషయం తెలిసిందే. ఇండ్లు, హోటళ్లు, పలు కట్టాల్లో పగులు వస్తున్నాయి. దీంతో కొన్ని ప్రమాదకర కట్టడాలను తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో జోషీమఠ్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే అత్యవసర విచారణ విజ్ఞప్తిని సుప్రీం తిరస్కరించింది. ఈ కేసును జనవరి 16వ తేదీ విచారించనున్నట్లు ఇవాళ కోర్టు చెప్పింది.

ముఖ్యమైన ప్రతి అంశంపై సుప్రీంకు రావాల్సిన అవసరం లేదని, ఆ అంశాలపై ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వ్యవస్థలు పనిచేస్తున్నాయని కోర్టు తెలిపింది. సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారిస్తున్నది. జోషీమఠ్ విషయంలో అత్యవసర విచారణ చేపట్టాలని స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి పిటిషన్ దాఖలు చేశారు. జోషీమఠ్ వాసులకు తొందరగా ఆర్థిక సాయం చేయాలని, నష్టపరిహారం ఇవ్వాలని ఆ పిటిషన్‌లో డిమాండ్ చేశారు. జోషీమఠ్‌లో సుమారు 17 వేల జనాభా ఉంటుంది. ఉత్తరాఖండ్‌లోని ఛమోలీ జిల్లాలో ఈ పట్టణం ఉంది. ఇది సముద్రమట్టానికి 1800 మీటర్ల ఎత్తులో ఉంటుంది. బద్రీనాథ్, హేమకుండ్ సాహిబ్‌లకు వెళ్లే యాత్రికులు ఈ పట్టణంలోనే బస చేస్తారు. ప్రఖ్యాత స్కీయింగ్ పర్యాటక ప్రదేశం అవులీ కూడా ఇక్కడే ఉంది.

# కొదురుపాకకు మంత్రిగా రాలే.. మనుమడిగా వచ్చా : కేటీఆర్



రాజన్న సిరిసిల్ల, జనవరి 10:(నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించారు. బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలోని అమ్మమ్మ-తాతయ్య జోగినిపల్లి కేశవరావు- లక్ష్మీబాయి స్మారకార్థం రూ. 2కోట్లతో ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మోడల్ అంగన్‌వాడీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొదురుపాక గ్రామానికి మంత్రిగా రాలేనని, మనుమడిగా వచ్చానన్నారు. హైదరాబాద్, కరీంనగర్‌లో విద్యాభ్యసం చేసే సమయంలో తాతయ్య కొదురుపాకకు తీసుకువచ్చేవాడని గుర్తు చేసుకున్నారు. తాతయ్య చివరి చూపునకు నోచుకోలేదని, అమ్మమ్మ-తాతయ్య జోగినిపల్లి కేశవరావు- లక్ష్మీబాయి స్మారకార్థం ఇప్పటికే కొదురుపాకలో రైతు వేదిక కట్టామని కేటీఆర్.. రూ. 2కోట్లతో ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం తొమ్మిది నెలల్లో చేపడుతామన్నారు.

**అధికారం శాశ్వతం కాదు..**

అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని, ప్రజల గుండెల్లో శ్వాశత స్థానం ఏర్పరుచుకోవడం ముఖ్యమన్నారు. దేశంలో అత్యుత్తమ 20 గ్రామ పంచాయతీల్లో 19 మనవేనని, దేశంలో అత్తుత్తమ మున్సిపాలిటీలో 26 మనవేనని, ఇది అందరికీ గర్వకారణమన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో రాజన్న సిరిసిల్ల దేశంలో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. కరీంనగర్ రెండోస్థానంలో నిలిచిం దని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో సిరిసిల్ల సహా 33 జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుతో బడుగు బలహీన వర్గాల పిల్లలకు వైద్య విద్య అభ్యసినీచే అవకాశం కలిగిందన్నారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు బాగునాయన్నారు. 700పైగా గురుకులాలు పెట్టీ ఒక్కొకరికి లక్షా 20వేలు ఖర్చు చేసి 5 లక్షల విద్యార్థులకు విద్యనందిస్తున్నామన్నారు.

**కార్పొరేట్‌కు దీటుగా..**

18వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎనిమిదేళ్లలో చెల్లించావన్నారు. 'మన ఊరు ? మనబడి' కింద మూడు దశల్లో రూ. 7300కోట్లలో 26వేల ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు. ఇది వరకూ కరెంట్ ఉంటే వార్త.. ఇప్పుడు లేకపోతే వార్త అన్నారు. కేసీఆర్ కిట్ ద్వారా ఆడపిల్ల పుడితే రూ. 13వేలు, మగ బిడ్డ పుడితే రూ. 12వేల ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. రైతుబంధు ద్వారా రూ. 63వేలకోట్ల రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. తెలంగాణ ఏర్పాటు అయ్యాక అన్ని రంగాల్లో మార్పు వచ్చిందన్నారు. అదే సమయంలో దేశ తలసరి సగటు లక్షా 49 వేలు మాత్రమేనని, సెస్ ఎన్నికల్లో మంచి విజయాన్ని కట్టబెట్టినందుకు ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక సాయం చేసిన ఎంపిటిసి



రాజన్న సిరిసిల్ల, జనవరి 10:(నేటినిజం ప్రతినిధి): ఎంపీటీసీగా ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ అందరి మన్నలను పొందుతున్న వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామ ఎంపీటీసీ గాలి పల్లి సువర్ణ సామి గౌడ్ మరోసారి తన సేవ గుణాన్ని చాటుకున్నారు. గ్రామంలోగొల్లపెల్లి కనకవ్వ ( కమ్మరి ) అనారోగ్యంతో మరణించిన కనుకవ్వ దహన సంస్కారాల కొరకు 3000 రూపాయలు గ్రామ ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ స్వామి ఆర్థిక సాయం చేశారు. అలాగే మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అల్వాల పరశు రాములు, ఎరుగొక్కుల రమేష్ పార్వతి సాయిలు పార్వతి ఎర్ర తిరుపతి పార్వతి ఎర్ర కనకయ్య పార్వతి రాములు గాలి పెల్లి సతీష్ కాసర్ల సత్తయ్య పార్వతి వేణు కాసర్ల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటి యు అఖిలభారత మహాసభను విజయవంతం చేద్దాం




రాజన్న సిరిసిల్ల, జనవరి 10:(నేటినిజం ప్రతినిధి): సిఐటియు అఖిలభారత మహాసభలు ఈనెల 18 నుండి 22 తేదీ వరకు కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో ఆ యొక్క మహాసభలను విజయవంతం చేయాలని అఖిలభారత సిఐటియు పిలువుమేరకు మంగళవారం దేశవ్యాప్తంగా జెండాలు ఎగరవేయండి పిలుపుమేరకు వేములవాడ పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటి జెండా ఎగరవేయడం జరిగింది

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్ జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమ ంలో సిఐటి జిల్లా అధ్యక్షులు ఎగు మంటి ఎల్లారెడ్డి వేములవాడ మున్సి పల్ యూనియన్ అధ్యక్షులు బట్టు శ్రీకా ంత్ ప్రధాన కార్యదర్శి పందుల మల్లే శం సహాయ కార్యదర్శి దుబ్బల లచ్చ య్య బంద లచ్చయ్య గాజుల చంద్ర య్య గాజుల వజ్రమ్మ పెంటగట్టావా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల నిర్బంధించడం సిగ్గుచేటు



రాజన్న సిరిసిల్ల, జనవరి 10:(నేటినిజం ప్రతినిధి): జిల్లా మంత్రి కేటీ రామారావు నియోజకవర్గ మంగళవారం పర్యటన ఉన్నందున ప్రశ్నించే గొంతులను ముందస్తు అరెస్టుల సందర్భంగా మిడ్ మానేర్ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులను , కార్యకర్తలను ముందస్తు అరెస్ట్ లు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా నాయకులు బుర్ర శేఖర్ గౌడ్ అన్నారు. కోదురుపాక వాళ్ళ అమ్మమ్మ ఊరికి వస్తున్న మంత్రి ఎన్నో త్యాగాలు చేసి సర్వం కోల్పోయిన మిడ్ మానేర్ గ్రామల నిర్వాసితులకు మీ తండ్రి ముఖ్యమంత్రి గారు రాజన్న సాక్షిగా ఇస్తానన్న 5 లక్షల 40 వేల రూపాయలు ర ఇస్తామని, మరియు పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తామని ఉపాధి కల్పిస్తామని ప్రకటించాలని కోరారు.

# భావి ప్రణాళికలను వెల్లడించిన బయోఫార్మా అగ్రగామి మెటీయరిక్ బయోఫార్మా స్యూటికల్స్



హైదరాబాద్, జనవరి 10: తొలి తరపు బయోఫార్మా ఎంటర్‌ప్రైజ్ మరియు అంతర్జాతీయ బయోఫార్మా స్యూటికల్ రంగంలో 100కు పైగా ఉత్పత్తులతో అంతర్జాతీయంగా సుప్రసిద్ధమైన సంస్థ మెటీయరిక్ బయోఫార్మాస్యూటికల్స్. ఈ కంపెనీ తమ చురుకైన వృద్ధి ప్రణాళికలను వెల్లడించడంతో పాటుగా వినూత్నమైన పరిశోధనల ద్వారా బయోఫార్మాస్యూటికల్ రంగంలో విప్లవాత్మకమైన, అత్యంత అందుబాటు ధరలోని పదార్థాలు, ఫార్ములేషన్స్‌ను విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. ఈ కంపెనీ మరింతగా కాన్సెప్ట్ ఆధారిత ఫినీష్డ్ న్యూట్రాస్యూటికల్ ఉత్పత్తులను సైతం విడుదల చేయనుంది.

ఎంటీయరిక్ బయోఫార్మాస్యూటికల్స్‌కు 10కు పైగా పేటెంట్లు మరియు 50కు పైగా ట్రేడ్‌మార్క్‌లు ఉన్నాయి. మైక్రో బయాలజీ మరియు ఎంజైమ్ పోర్ట్‌ఫోలియో కోసం రెండు పూర్తి స్థాయిలో పనిచేసే ఫంక్షనల్ ల్యాబ్స్, ఆర్ అండ్ డీ సెంటర్‌ను సైతం కలిగి ఉంది.

కంపెనీ వృద్ధి ప్రణాళికలను గురించి మెటీయరిక్ బయోఫార్మాస్యూటికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ? సీఈఓ గౌరవ్ కౌశిక్ మాట్లాడుతూ ''మా భావి ప్రణాళికలలో సిన్బియోటిక్స్ (ప్రీ మరియు ప్రోబిటిక్స్ సమ్మేళనం) విడుదలతో పాటుగా మా ప్రోబయోటిక్స్, ఎంజైమ్స్ ఉత్పత్తి సామర్థ్యం పెంచడం, డౌన్ సిండ్రోమ్ కోసం వినూత్నమైన ఫార్ములేషన్స్ పరిచయం చేయడం, ఎగుమతులు మరింతగా వృద్ధి చేయడం ఉన్నాయి. ఫార్మాకోవిజిలెన్స్, డాటా ఎనాలసిస్, వ్యాధులపు ముందుగా గుర్తించడం, వ్యక్తిగతీకరించిన ఔషదాలు? ప్రత్యామ్నాయ ఔషదాలు, బయోటానికల్ ఎక్స్‌ట్రాక్ట్‌ను విస్తరించడం వంటివి మేము దృష్టి సారించిన ఇతర కీలకాంశాలు. ఈ బయోఫార్మా స్యూటికల్స్‌తో పాటుగా, బయో అగ్రికల్చర్, బయోసిమిలర్స్, క్రాప్ సైన్స్, బయో ఎనర్జీ వంటి రంగాలలో మరిన్ని పరిశ్రమలపై దృష్టి సారించాము. అప్పులు లేని మేము మా ఆదాయంలో 12% ఆర్‌అండ్‌డీ పై పెట్టుబడులు పెడుతున్నాము. భవిష్యత్ కోసం సిద్ధం కావడంలో మాకు అత్యంత కీలకమది" అని అన్నారు.

దాదాపు 100కు పైగా ఉత్పత్తులను కలిగిన మెటీయరిక్ బయోఫార్మాస్యూటికల్స్‌కు 1000కు పైగా క్లయింట్స్ ఫుడ్, ఫార్మా, అగ్రో, కాస్మెటిక్స్, యానిమల్ హెల్త్‌కేర్, ఆక్వాకల్చర్, పౌలీ?ట్ర తదితర రంగాలలో ఉన్నారు.

రాబోతున్న బడ్జెట్‌లో పరిశ్రమ అంచనాలను గురించి గౌరవ్ కౌశిక్ మాట్లాడుతూ " అంతర్జాతీయంగా బయోఫార్మా లీడర్‌గా ఇండియా దూసుకుపోతుంది. ఉత్పత్తి, ఆవిష్కరణల పరంగా కూడా ఈ పరిశ్రమ స్థిరంగా అభివృద్ధి చెందుతుంది. కొవిడ్ మహమ్మారి వేళ ఇండియా ఊహాతీత సవాళ్లను సైతం అధిగమించడంతో పాటుగా ప్రపంచానికి తగిన మద్దతు అందించింది. ఓ పరిశ్రమగా, సానుకూలంగా బడ్జెట్ ఉంటుందని ఆశిస్తున్నాము. ఆర్ అండ్ డీకి ప్రోత్సాహం అందించడంతో పాటుగా రవాణా, సరఫరా చైన్ సవాళ్లకు సైతం తగిన పరిష్కారం చూపుతుందని ఆశిస్తున్నాము" అని అన్నారు.

# వెరీ గుడ్....కీప్ ఇట్ అప్

**-ప్లే స్కూల్, కిచెన్ గార్డెన్ చాలా బాగుంది:జిల్లా కలెక్టర్, అంగన్వాడి సిబ్బందికి మంత్రి కే టి ఆర్ కితాబు**



రాజన్న సిరిసిల్ల, జనవరి 10:(నేటినిజం ప్రతినిధి): కొదురుపాక మోడల్ అంగన్వాడీ కేంద్రంలోనిప్లే స్కూల్, కిచెన్ గార్డెన్ చాలా బాగుందనీ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి మంత్రి కే టి ఆర్ కితాబునిచ్చారు. మంగళవారం కొదురుపాక మోడల్ అంగన్వాడీ కేంద్రాన్ని ఐటీ శాఖ మంత్రి కేటీరావు ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రంలో వివిధ అక్టివిటీస్ మెటీరియల్ ని, ప్లే స్కూల్ మెటీరియల్ ని మంత్రి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్లే స్కూల్, కిచెన్ గార్డెన్ చాలా చక్కగా ఉంది. వెరీ గుడ్... కీప్ ఇట్ అప్ అంటూ సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ సిబ్బందికి, ప్లే స్కూల్, కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కిమంత్రిఅభినందనలు తెలిపారు. కేంద్రం అవరణలో నీ కిచెన్ గార్డెన్ లో పండిస్తున్న క్యాబేజీ టమాట గోంగూర వంకాయ మొక్కజొన్న ఆకుకూరలు మిరప గోరుచిక్కుడు లాంటి కూరగాయల మొక్కల్ని చూసి మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.

# మంత్రిని కలిసిన నూతన డిఐజి



రాజన్న సిరిసిల్ల, జనవరి 10:(నేటినిజం ప్రతినిధి): ×రాజన్న సిరిసిల్ల జోన్ నూతన డిఐజి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కె. రమేష్ నాయుడు మంగళవారం జిల్లా పర్యటనగ భాగంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కే తారక రామారావు ని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తో కలిసి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛ0 అందజేశారు. ×

# టి ఎస్ ఎస్ సి దేశం అంతటా 1.25 లక్షల యువతను ల్యాబ్‌లను ఏర్పాటు



న్యూఢిల్లీ, 10 జనవరి 2023: దృఢమైన డిజిటల్ ఆర్థిక వ్యవస్థను నిర్ధారించడానికి 5ఉ సంబంధిత నైపుణ్యాలపై దృష్టి సారించాలని టెలికాం పరిశ్రమ, టి ఎస్ ఎస్ సి రాష్ట్రాలకు డాట్ కార్యదర్శి పిలుపునిచ్చారు. టెలికామ్‌లో నైపుణ్యం సాధించిన 10వ సంవత్సరంపై టి హాన్ , ఐ ఐ టి హైదరాబాద్‌తో అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసిందిటెలికాం కోసం భారతదేశం యొక్క ప్రధాన నైపుణ్యాభివృద్ధి సంస్థ అయిన టెలికాం సెక్టార్ స్కిల్ కౌన్సిల్ టి ఎస్ ఎస్ సి కి ప్రభుత్వం పరిశ్రమ భాగస్వాముల మద్దతుతో టెలికాం పరిశ్రమ కోసం ఒక దశాబ్దం పాటు నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్‌ను పూర్తి చేసినట్లు ఈరోజు ప్రకటించింది. భారతదేశంలో ఈ సంవత్సరం 5ఉ రోల్‌అవుట్ వేగవంతం కావడంతో, సిద్ధంగా ఉన్న నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్ అవసరం ఈ గంట యొక్క గొప్ప అవసరం. ఈ సందర్భంగా డాట్ సెక్రెటరీ కె రాజారామన్ మాట్లాడుతూ గత కొన్ని నెలల్లో మేము అనేక కార్యక్రమాలను నిర్వహించగలిగాము వాటిలో ఒకటి 5ఉ రోల్ అవుట్‌లో రాబోయే అవకాశాల గురించి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అవగాహన కల్పించడం. మేము ఇతర దేశాల ఉద్యోగ అవసరాలు మరియు వారికి అవసరమైన ప్రమాణాలను మ్యాప్ చేయడం చాలా ముఖ్యం. టెలికాం సెక్టార్ స్కిల్ కౌన్సిల్ సీఈఓ అరవింద్ బాలి మాట్లాడుతూ ఈ రోజు మాకు చాలా పవిత్రమైన రోజు. మేము 2013లో ప్రారంభించినప్పటి నుండి చాలా మంది మార్గదర్శకులు, భాగస్వాములు మరియు గర్వించ దగిన అభ్యర్థులతో చాలా ముందుకు వచ్చాము. ఎం ఎస్ డి ఈ , మైటీ , డాట్ మరియు యెన్ సి వి ఈ టి నిరంతర మార్గదర్శకత్వం మరియు మద్దతు కోసం మేము ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ప్రపంచవ్యాప్తంగా సమర్థులైన నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్‌ను రూపొందించడంలో సహాయపడే అధిక-విలువ ప్రాజెక్ట్‌లను రూపొందించడానికి జాతీయంగా మరియు అంతర్జాతీయంగా మా పాదముద్రను విస్తరించడం వైపు మేము నిరంతరం ముందుకు సాగాము. ఈ కార్యక్రమంలో మంత్రిత్వ శాఖలు, పరిశ్రమలు, అకాడమియాకు చెందిన వివిధ ప్రముఖులు శ్రీ కె రాజారామన్, చైర్మన్ డిసిసి సెక్రటరీ(టి) వంటి వారు పాల్గొన్నారు. భువనేష్ కుమార్, అదనపు కార్యదర్శి, మైటీ ఇతరులు ఈ సంవత్సరం 5ఉ మరియు పై ఎల్ ఐ ద్వారా భారత దేశ ఆర్థిక వృద్ధి యొక్క తదుపరి దశ కోసం వర్క్‌ఫోర్స్ నైపుణ్యం మరియు అప్‌స్కిలింగ్ సాధించడానికి తీసుకోవలసిన చర్యలను చర్చించారు.

# మరో ఐదు సంవత్సరాల కోసం తమ ఫారెస్ట్ స్టీవార్డ్ కౌన్సిల్ (ఎఫ్ఎస్‌సీ) సర్టిఫికేషన్‌ను పునరుద్ధరించిన డ్యూరోప్లై



హైదరాబాద్, జనవరి 10:డ్యూరోప్లై , ప్రపంచంలో అత్యంత నమ్మకమైన అటవీ నిర్వహణ ధృవీకరణ పథకాలు అందించడం ద్వారా అటవీ నిర్వహణ పరంగా అంతర్జాతీయ ప్రమాణాలు రూపొందించిన ఫారెస్ట్ స్టీవార్డ్ కౌన్సిల్ (ఎఫ్ఎస్‌సీ) నుంచి తమ అంతర్జాతీయ సర్టిఫికేషన్‌ను పునరుద్ధరించుకున్నట్లు వెల్లడించింది. డ్యూరోప్లై యొక్క సర్టిఫికేషన్‌ను దీని యొక్క రాజ్‌కోట్ ఫ్యాక్టరీ సైట్ కోసం మరో ఐదు సంవత్సరాలు పునరుద్ధరించారు. ఇది ప్లైఉడ్, వీనర్స్, బ్లాక్ బోర్డ్స్, సాలిడ్ ఉడ్ బోర్డ్స్, ఉడ్ ఉడ్ బోర్డ్, లామినేటెడ్ కంప్రెస్డ్ ఉడ్, కంపొజిట్ బోర్డ్, డోర్స్, డోర్ ఫ్రేమ్స్, ట్రాన్స్‌ఫర్ మరియు పర్సంటేజ్ సిస్టమ్స్ వినియోగించే ఫ్లష్ డోర్‌కు వర్తిస్తుంది. ఈ సర్టిఫికేషన్ ఎఫ్ఎస్‌సీ కంట్రోల్డ్ ఉడ్‌కు సైతం వర్తిస్తుంది. ఈ సర్టిఫికేషన్‌ను అంతర్జాతీయంగా సుశిక్షితులైన నిపుణులు తనిఖీ అనంతరం అందించారు. ఇది ఐదు సంవత్సరాల పాటు అమలులో ఉంటుంది. తమ సర్టిఫికేషన్ పునరుద్ధరించబడిందని డ్యూరోప్లై వైస్ ప్రెసిడెంట్ మాన్యుఫాక్చరింగ్ అభిషేక్ చిట్లాంగియా తెలుపుతూ ''దాదాపు 65 సంవత్సరాల మహోన్నత వారసత్వం కలిగిన ప్లై ఉడ్ కంపెనీగా పర్యావరణ పరిరక్షణకు మేము పూర్తిగా కట్టుబడి ఉన్నాము. అందువల్ల స్వచ్ఛందంగానే 2016లో మేము ఎఫ్ఎస్‌సీ సర్టిఫికేషన్ పొందాము. ఈ సర్టిఫికేషన్ పునరుద్ధరణ , పర్యావరణం పట్ల మా నిబద్ధత పునరుద్ఘాటిస్తుంది. మా టింబర్ సోర్స్‌లను అత్యంత జాగ్రత్తగా సాగు చేయడంతో పాటుగా మా సరఫరా దారులు సైతం అంతర్జాతీయ ప్రమాణాలు ఆచరిస్తున్నారనే హామీ ఇస్తున్నాము. మా తయారీ ప్రక్రియలు కలపను అసలు వ్యర్థం చేయవు. మా వినియోగదారులు, ఉద్యోగుల ఆరోగ్యానికీ భరోసా అందిస్తున్నాము" అని అన్నారు. డ్యూరోప్లై యొక్క రాజ్‌కోట్ ఫెసిలిటీ కి ఎఫ్ఎస్‌సీ 100%, ఎఫ్ఎస్‌సీ మిక్స్, ఎఫ్ఎస్‌సీ కంట్రోల్డ్ ఉడ్ విక్రయించేందుకు సర్టిఫై చేశారు.

# రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ హైదరాబాద్ 'రిచ్' నూతనలోగో ఆవిష్కరణ

హైదరాబాద్ జనవరి , లోగో.. ఇది సొంతంగా రూపొందించబడినది. రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్సర్కిల్ ఆఫ్హైదరాబాద్ (రిచ్) పీఎస్ఏ కార్యాలయం కింద శాస్త్రీయ మరియు సాంకే తిక విజ్ఞానాలస మూహ ముతన వెబ్సైట్మరియు సాంఘికప్రసారమాధ్యమంలో దాని కొత్తలోగోను ఓ ఆవిష్కరించింది.

ఈసందర్భంగారి చీఫ్ఈవోరష్మీపింప్లే మాట్లాడుతూ, రిచ్తమలోగోను రిఫ్రెష్చేయాల్సిన సమయంఆసన్నమైందన్నారు. సంవత్సరాలుగారిచ్ ఒకసంస్థగా అభివృద్ధిచెందిందన్నారు. తెలంగాణలో ఎస్‌డిటీపర్యావరణ వ్యవస్థకు సహకార వేదికగా మాపాత్ర అలాగే ఉన్నప్పటికీ, మాపని, మాకార్యక్రమాలు అభివృద్ధిచెందాయని తెలిపారు. మేము నవీకరించడానికి ఇదిసమయని భావించామన్నారు. కొత్తలోగో మగుర్తింపులో ప్రధనంగా 'సహకారం' ప్రతిబింబిస్తుందన్నారు. ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడం ద్వారా, రిచ్వృద్ధి, ఆవిష్కరణ, పురోగతి, అభివృద్ధినిసులభతరంచేస్తుందనిపేర్కొన్నారు. మేముపనిచేసే రంగాలలోమాత్రమేకాకుండా, మొత్తంసమాజానికికూడా ఈలోగో అనే దిరి చ్రాలుకా శక్తివంతమైన, సమకాలీన, ప్రగతిశీలస్ఫూర్తికి సంబంధించిన వేడుక అన్నారు. ఇదిపాత, కొత్త సవాళ్లను పరిష్కరించడానికికొత్త ఆలోచనలు, ఆలోచనామార్గాల ప్రోత్సాహాన్ని సూచిస్తుందని తెలిపారు. ఇదినెలరోజులుగా తయారవుతోంది. ఈకొత్తలోగోరిచ్ అన్నిటినీకలు పుతూసరళంగా, సొగసైనదిగా జాగ్రత్తగా రూపొందించబడిందన్నారు. సామాజికసవాళ్లను పరిష్కరించడానికిసైన్స్, టెక్నాలజీపూర్తిసామర్థ్యాన్ని గ్రహించడానికి విభిన్నవాటాదారులు కలిసి పని చేయడం చాలా కీలకం అనే వాస్తవాన్ని ఇది స్పష్టముగా తెలియచెస్తుం దన్నారు. నైపుణ్యంఉన్నరంగా లపరంగానే కాకుండా లింగం, మతం, సామ ర్థ్యాలు, విద్యానేపథ్యాలు, ఆర్థికనేపథ్యాల పరంగావైవిధ్యంతో కూడిన విభిన్న సమూహాల ప్రజల సంభావ్యబీజీ ఆసక్తినిప్రోత్సహించడం, మద్దతుఇవ్వడం కూడాచాల ాముఖ్యమన్నారు. ఈలోగోతెలంగాణాతో పాటుభారతదేశంలోని సామాజిక- ఆర్థికపరివర్తనకుకీలకమైన ఆవిష్కరణ అన్నారు. వ్యవస్థాపకత- పెట్టుబడి పర్యావరణ వ్యవస్థను బలోపేతంచేయడానికి ఇది మాశక్తిని సూచిస్తుందన్నారు

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com